REGD. NO. M. 3152

28-8-53 శుక్రవారం

ESTD: 1930
జమీన్‌రైతు
THE ZAMIN RYOT. NELLORE.

2 అణాలు

సంపుటి 25	మేనేజింగ్ ఎడిటర్: నెల్లూరు వెంకట్రామానాయుడు సంపాదకుడు: నెల్లూరు శ్రీరామమూర్తి	సంచిక 35

శ్రీ తిమ్మారెడ్డిగారి ధోరణి

పార్టీనుండి బయటకుపోయే ప్రశ్నే లేదట

కాళహస్తి ఎన్నికలో స్వతంత్ర అభ్యర్థి సుబ్బరామానాయుణ్ణి బలపరచాలని లోక్ పార్టీ తీర్మానించలేదని, 23 తేది జరిగిన సమావేశంలోగూడా ఆ ప్రసక్తే తీసుకరాలేదని, అందువల్ల తిమ్మారెడ్డిగారు సంజీవరెడ్డిగారికి ప్రచారం చేస్తున్నారని తెలుస్తున్నది. ఆయనకు పార్టీని ధిక్కరించే ఉద్దేశ్యమేలేదని, పార్టీనుండి తొలిపోయే ప్రశ్నేలేదనిగూడా తెలుస్తున్నది.

— మా కాళహస్తి విలేకరి.

కాంగ్రెస్‌కు కాళహస్తిలో అన్నిపార్టీల సహకారం

తిమ్మారెడ్డి, ప్రకాశంపంతులు ప్రభృతులు సంజీవ రెడ్డినే బలపరుస్తున్నారు!

రాజకీయ క్షేత్రంగామారిన కాళహస్తి

కాళహస్తి నేడు ఒక రాజకీయ పుణ్యక్షేత్రంలాగా వుంది.

అన్నిలోర్లు లోకాకు అన్నట్లు, యీనాడు అందరిదృష్టి కాళహస్తిమీదనే వున్నది.

కాంగ్రెస్ అభ్యర్థి ప్రచారం చాల జోరుగా సాగుతున్నది. ఆంధ్రదేశంలో పేరున్న ప్రతి కాంగ్రెసు నాయకుడు ఒక్కొక్కట్టుగాని కాళహస్తిలోవాలి సంజీవరెడ్డిగారికి తీవ్రంగా ప్రచారం చేస్తున్నారు.

మాజీ మంత్రులు చంద్రమౌళి, గోపాలరెడ్డిగారలు వారంరోజులుగా అక్కడేవున్నారు. సహకారమంత్రి సంజీవయ్యగారు గ్రామగ్రామం సంచారం చేస్తున్నారు. ఇక మాజీ జిల్లాబోర్డుఅధ్యక్షులు, జిల్లా కాంగ్రెసు అధ్యక్ష కార్యదర్శులు, రాష్ట్రకాంగ్రెసు సభ్యులు..... వీరు వారనిలేదు, ఆంధ్రదేశం ఆంధ్రదేశం కదలివచ్చి కాళహస్తి మీద కేంద్రీకృతమై వున్నది.

ఒక్క కాంగ్రెస్ పార్టీవారేగాదు, లోక్ పార్టీనాయకుడు తిమ్మారెడ్డి, ప్రజా పార్టీ నాయకుడు వై. ఆదినారాయణరెడ్డి, కడప జిల్లా కృషీకార్ లోక్‌పార్టీ అగ్రనాయకులు కొంతమంది రెడ్డిగారలుగూడా సంజీవరెడ్డిగారినే బలపరుస్తూ ప్రచారంచేస్తున్నారు. 25 తేది గాలిగోపురంవద్ద జరిగిన బ్రహ్మాండమైన సభలో పై నాయకులందరూ ఉపన్యసించారు.

రాష్ట్ర కాంగ్రెసు కార్యదర్శి అల్లూరు సత్యనారాయణరాజు, సంయుక్త కార్యదర్శి, విశాఖ కాంగ్రెస్ నాయకుడు తెండి కూర్మన్న ప్రభృతులు కాంగ్రెసు ఎన్నికల కార్యాలయాన్ని బహు సమర్థతతో నిర్వహిస్తున్నారు.

ఆంధ్రకేసరి ప్రకాశంపంతులు, మాజీ కేంద్ర ఉపమంత్రి వెంకటరెంటి తిరుమలరావు ప్రభృతులుగూడా కాళహస్తి చేరి ఎలెక్షన్ ప్రచారంలో నిమగ్నులయ్యారు.

చిత్తూరుజిల్లా, కాళహస్తి తాలూకా లోక్ పార్టీలుగూడా సంజీవరెడ్డిగారి అభ్యర్థిత్వాన్ని బలపరుస్తామని ప్రకటించాయి. తాలూకా ప్రజాసోషలిస్టుపార్టీ కాంగ్రెసునే బలపరుస్తున్నది. చేనేత, హరిజనవర్గాలు కాంగ్రెసు అభ్యర్థికి అనుకూలముగావున్నవి. ఈ వారంలో రాష్ట్ర చేనేత కాంగ్రెసు కార్యదర్శి, శాసనసభ్యులైన ప్రగడ కోటయ్యగారు తాలూకాలో పర్యటించి కాంగ్రెస్ అభ్యర్థికి ఓటివ్వవలసిందిగా ప్రబోధము గావించారు.

కమ్యూనిస్టు నాయకుడు తరిమెల నాగిరెడ్డిగారి సోదరుడు సంజీవరెడ్డిగారినే బలపరుస్తున్నారు. * * *

యావదాంధ్ర భవిష్యత్తు కాళహస్తి ఎన్నికపై ఆధారపడివుందనే విశాలభావంతోనే అన్ని పార్టీలు సంజీవరెడ్డిగారిని బలపరుస్తున్నవి. ఈ విషయంలో ఏమాత్రం సంకుచితంగా పోయినా రాష్ట్ర భవిష్యత్తుకు ప్రమాదం వాటిల్లుతుందనే యీ పార్టీలు భావిస్తున్నవి. లేకుంటే తాలూకా, జిల్లా లోక్ పార్టీలు కాంగ్రెస్ అభ్యర్థిని హృదయపూర్వకంగా ఎలా బలపరచగలుగుతాయి?

* * *

కాంగ్రెసు అభ్యర్థి, రాష్ట్ర కాంగ్రెస్ నాయకుడైన సంజీవరెడ్డిగారిని ఎన్నికగావించవలసిన అవసరాన్ని కాళహస్తి ఓటర్లు బాగుగా గుర్తించారు. కమ్యూనిస్టుపార్టీ ప్రచారంవల్ల సంజీవరెడ్డిగారికి ఎక్కువ అనుకూలంగావున్నది. ఇప్పటి వాతావరణాన్నిబట్టి సంజీవరెడ్డిగారు ఢంకామీద దెబ్బకొట్టి విజయం పొందగలరని దృఢంగా చెప్పవచ్చు.

—మా ప్రత్యేక విలేకరి.

కాడెద్దుల పెట్టెలోనే మీ ఓటు!



కాళహస్తిలో కాంగ్రెస్ అభ్యర్థి శ్రీ నీలం సంజీవరెడ్డిగారి ఎన్నిక చిహ్నం

కాళహస్తి ఎన్నికలలో లోక్‌పార్టీ అనాలోచిత వైఖరి : పార్టీలో తీవ్రమైన చీలిక?

కాళహస్తి ఎన్నికవల్ల లోక్ పార్టీకి కలుగగల లాభమేమీలేకపోయినా, తీరని నష్టం మాత్రం కలుగుతున్నది. ఈనాటివరకు యెంతో క్రమశిక్షణాయుతంగా వున్న పార్టీలో చీలిక ఏర్పడింది.

కాళహస్తి ఉపఎన్నికలో సంజీవరెడ్డిని బలపరచే విషయంలో లోక్ పార్టీ, తిమ్మారెడ్డిగారి మధ్య విభేదాలొచ్చాయని, పార్టీ స్వతంత్ర అభ్యర్థి సుబ్బరామానాయుణ్ణి బలపరచుటకు తీర్మానించగా, తిమ్మారెడ్డి సంజీవరెడ్డిని సమర్థించుటకు నిర్ణయించుకున్నాడని తెలుస్తున్నది.

లోక్‌పార్టీ కాళహస్తిలో పోటీచేయదలచడం కేవలం దూరదృష్టిగాని, రాజకీయ చతురతగానిలేని అనాలోచిత కార్యంగా కనబడుతుంది.

ఇంతకాలంగా కాంగ్రెస్‌తో సహకరించి, బలంలేకపోయినా కాంగ్రెసు ప్రభుత్వ స్థాపనకు తోడ్పాటునిచ్చి ఎంతో ఔదార్యాన్ని, త్యాగాన్ని చూపిన లోక్ పార్టీ, ప్రత్యేక రాష్ట్రం అవతరిస్తూ, ప్రజాస్వామ్య పార్టీల మధ్య సమైక్యతావశ్యకత యిదివరకెన్నడూ లేనంతగా వుండగా, యీ క్లిష్ట సమయంలో దాని విఘాతానికి పూనుకో ప్రయత్నించడం శోచనీయమైన విషయం.

అసలు లోక్‌పార్టీ యీ పోటీకి పూనుకోవలసిన ప్రత్యేక పరిస్థితులేమివచ్చాయి? ఏదైనా నూతన సమస్య ఉత్పన్నమై, దాని విషయములో సంజీవరెడ్డితో - కాంగ్రెసుపార్టీతో ఏకీభవించలేక పోటీచేస్తున్నారా అంటే అలాటి దేమీలేదు. ఇది కేవలం సంజీవరెడ్డిగారిమీద వ్యక్తిగతమైన పోటీగా భావించవలసి వుంటుంది.

ఆయన నాయకత్వంపై లోక్ పార్టీకి మొదటినుండి ఎంతో అసంతృప్తివుంది. అసంతృప్తే గాదు, ఆయనపై ఏ మాత్రం విశ్వాసంలేదు. ఒక్క లోక్‌పార్టీ కేగాదు, కాంగ్రెసుపార్టీలోని పెక్కుమంది సభ్యులకుగూడా ఆయనంటే గిట్టదు. కాని నాయకత్వంలో విశ్వా

(6వ పేజీలో)

ప్రశస్తమైన ఆయుర్వేదౌషధములకు

చింతలూరువారి

వేంకటేశ్వర ఆయుర్వేద నిలయ[...]

ట్రంకురోడ్డు — నెల్లూరు

ఎక్కువమందికి మేలుచేసేవిద్యాసంస్కరణ!

కొలదిమంది అసౌకర్యంకొరకు తిరస్కరించుట శ్రేయోదాయకంగాదు!

— శ్రీ వడ్డూరి అచ్యుత రామారావు

మదరాసు ప్రభుత్వమువారు ప్రవేశపెట్టిన నూతన విద్యావిధానమును గురించి రాష్ట్రములో కొంత సంచలనము బయలుదేరినది. ఈ విద్యావిధానము అత్యంత విశాలభావముతోను దూరదృష్టితోను పరిశీలించినగాని దీనియందలి సత్యారము సుబోధకము కాదు. కేవలమంత్రైనను ఒక క్రొత్తసూచన- మార్పు ప్రారంభించుటతో విమర్శలు- ఆందోళన బయలుదేరుట మనకు క్రొత్త కాదు. కాలక్రమమున దాని యందలి మంచి – దానివలన కలుగు సదుపాయములు- వినియోగమునకు వచ్చి అప్పుడు సాంప్రదాయాచారము కాగలదు. సంస్కరణ విధానములన్నిటికిని ప్రాథమికదశలో నీ యెదురీత తప్పదు.

ప్రాథమిక విద్యావిధానములో ప్రవేశ పెట్టిన యీ నూతన సంస్కరణ భావితరుల కెంతయో సహయోగపడగలదు. కాని ప్రస్తుత మిది కొంతమంది దుర్విమర్శలకు గురియగుచున్నది. కొద్ది లోపములున్నను. కొలదిపాటి మార్పులవసరమైనను కాలక్రమమున అవి సవరింపబడగలవని ఆశించవచ్చును. యీ విధానము లోని మంచిని గ్రహించినంతలో అనేకమంది నామినేషను ఉపాధ్యాయులనుకూడ సంతృప్తిపరచగలిగినది. రాష్ట్రముఖ్యమంత్రి- విద్యామంత్రి తదితర విద్యా శాఖాధికారులు విమర్శించి దూరదృష్టితో చేసిన యీ సంస్కరణ యందలి సారిభావములన్నియు తెలుసు కొనుటకు సాధ్యము కాకపోయినను తెలుసుకొన్నంతలో యీ సంస్కరణవలన ప్రాథమిక విద్యార్థులకెంతయో మంచి యిమిడి యున్నదనియు- కాలక్రమమున అది గుర్తింప బడగలదనియు- ఇట్టి విధానమునే యున్నత పాఠశాలలలో మరికొన్ని మార్పులు చేర్పులతో ప్రవేశపెట్టుట ఎంతైనా అవసరమనియు నేను ప్రభుత్వమునకు విద్యాశాఖాధి కారులకు వినతి చేయుచున్నాను. దీనిని ఆమూలాగ్రముగా అమలు పరచుటలో సహకరించవలసి ప్రజానీకమును, అధ్యాపకలోకమును అర్థించుచున్నాను.

నూతన విద్యావిధానములో ప్రజలు గుర్తించవలసిన విషయములు

ప్రతి ప్రాథమిక విద్యార్థియు రోజునకు మూడుగంటలు మాత్రమే పాఠశాలా కార్యక్రమములో, బడిలో వినియోగించి మిగిలిన కాలమును తలిదండ్రుల- కొలది కనుగుణ్యమైన ఇతర విద్యావృత్తి కార్యక్రమములో అభ్యాసము చేయవచ్చును. ఇందువలన బాల బాలికలకు స్వేచ్ఛా వాతావరణము- విద్యా విద్యా- విజ్ఞాన సంపాదనావకాశము లభ్యము కాగలదు. కాని అదెట్లు? ఎవరు బాధ్యత వహించెదరు? పిల్లలు బడి విడచినవెనుదల ఆట పాటలకై వినియోగింతురు. అల్లరిచిల్లరిగా తిరుగుదురు. బాధ్యత నెరుగని పసిపిల్లలు వీలు న్నంతవరకు అల్లరి- ఆటలకై పారిపోగోరువారు ఏ విజ్ఞానమును-ఏ వృత్తి నేర్చుకొనగలరు? ఎవరు నేర్పుదురు? అను ప్రశ్నలు ప్రజలలో బయలుదేరుచున్నవి. చదువుకొన్నంతనే ఉద్యోగములు సిద్ధముగానున్నట్లు భావించు కొందరు దురభిప్రాయపడి వర్ణాశ్రమ ధర్మములు పాటించి కులవృత్తులలోనికి కంపించివేయుటకై యీ ప్రభుత్వాగ్రగణులు యీ క్రొత్త విధానమును ప్రవేశపెట్టుచున్నారని పలువిధ భావములతో విమర్శించి ప్రచారమొనర్చుచున్నారు. ఇంకనూ అనేక దుర్విమర్శలు దేశమందు చెల రేగినవి. నిజమునకు ఇవి క్రొత్త విమర్శలు గాని- ఇంతాశ్చర్యపడవలసిన విషయములు గాని లేవు.

క్లాసు పుస్తకములతో కంఠపాఠము చెప్పుకొనకుండా ఆహారము, నమిలి మ్రింగ నవసరము లేకుండా ఆహారము కడుపులోనికి పోయి, రుచి పుష్టినిచ్చే యేర్పాట్లకై శాస్త్రజ్ఞులు యత్నిస్తున్నారు, అన్నింటికిని, ఇతరులమీదనే యాధారపడుటకు అలవాటుపడిన నేటి నవనాగరికతా ప్రపంచ మాన పిల్లల విద్యావిషయములో నింతటిబాధ్యత

> ఉద్యోగాలమీద ఆధారపడేవారికి,
> అల్లరి తప్పించుకొనుటకు బడికి
> పంపేవారికిబ్బంది కలిగించవచ్చు!

వహించుట నేటి ప్రజలలో కొంతమందికి బాధాకరమైన విషయము కావచ్చును. బ్రిటిష్ ప్రభుత్వము మనకు ప్రసాదించిన మన ప్రజలకు బాగుగా అభ్యాసమైన సామాన్య సాంప్రదాయ మిదొక్కటియే. చదువుకొని బాధపడ వలసిన అవసరంలేకుండానే దబ్బుతో నే మార్కులు సంపాదించి పరీక్షయందు ఉత్తీర్ణులై పెద్ద యుద్యోగ మెక్కిపారిగా చేయదలచి నసేడి కోరికగల విద్యార్థులు—అట్టివారిని ప్రోత్స హించు తలిదండ్రులు మన దేశమందెందరులేరు? ప్రతి నిత్యావసర విషయము మనము శ్రమ పడకుండనే మనకు లభ్యము కావలెననెడికోరిక మనలో జీర్ణించిపోయినది. భారతీయ జన సామాన్యమందు పరభృతములవలె, కోకిలలవలె నుండగోరు వాంఛ ప్రబలినది. కాని అది దేశ

శిక్షణ కలవారు. శిశుపిల్లలకేవిధముగానైనను విద్యాభ్యాసము చేయించవలెననెడి కట్టుదల లేనివారు. అఖిలాంధ్ర నీరసము కుటుంబపరిస్థితు లనుపాలింపక బడికి పంపించ లేనివారై యున్నారు. అట్టివారికి సంస్కరణ మిక్కిలి ఉపకరించి అక్షరజ్ఞానము విద్యాభ్యాస యోగ్యత కలిగించగలదు. కావున దీనిని "నిరక్షరాస్యతా నిర్మూలనవిధానము" అని వర్ణించుట కవకాశమున్నది. దేశములో ఎక్కువ మందికి మేలుచేయగలది గావున కొద్దిమందికి కొంత అసౌకర్యము కలిగినను అట్టివిధానము దేశ క్షేమము దృష్ట్యా ఆమోదింపవలసిన ధర్మమైయున్నది. ఏ కార్యమైనను అనేకకోట్ల ప్రజలకుపయోగపడునదైనను ఒకే విధమైన సర్వజనోపయోగముగా, సర్వజనాంగీకారము పొందజాలదుగదా? సాధకబాధకముల కవసరమైన పక్షము పరిశీలనలో విఘ్నమైన అసౌకర్యము కలిగించవచ్చును. పల్లెప్రదేశముల కు మేలు చేకూర్చువారు వీరే కనుక నేటి విధము నష్ట దాయకము కావచ్చును. అంతమాత్రమున కష్ట పడిన సింధ్యము కాబోదుగదా! ఈ నూతన సంస్కరణవలన కొలదిపాటి యిబ్బందులున్నను ఇందు భావితరాలకు మంచియే హెచ్చుగా సాధింపబడగలదు. కాని యీ బాధ్యత యుపాధ్యాయులకు తలిదండ్రులకు ఎక్కువ గా నుండును. ఈ విషయమును ముందు వా రు యెరుగవలెను. గ్రహించి యాచరణలో పెట్ట వలసియుండును. కుటుంబ ఆర్థిక పరిస్థితులవలన నిస్సహాయతవలన, విద్యార్థులకు శిక్షణ కరువగుట వలన శిశుపిల్లలకు విద్యాభ్యాసము చేయింప వలవాటుపడని వర్గము. గ్రామీణవర్గముల సంతానమును ఉపాధ్యాయులు యీనూతన విద్యా విధానము ద్వారా సహకారముతో బోధించి యక్షరాస్యులను గావించవలయును. ప్రస్తుతము స్వతంత్ర నవభారతదేశమెదుర్కొను చున్న ఆర్థిక విషమ వాతావరణములో నిరక్షరాస్యతా నిర్మూలనమునకిది యుపయోగించ గలదు. అదియు దీని ప్రధానోద్దేశము అంతియే గాక నిజమాలోచించిన ప్రతివిద్యార్థికిని దినమూ

దీనిని 'నిరక్షరాస్యతా నిర్మూలనవిధాన'మని పిలువవచ్చు

సాభాగ్యమున కనుగుణ్యముగా లేదు. కావున అట్టి సాధనసంపత్తి మనము చేకూర్చుకొనుటకు మనకాళ్ళమీద మనమునిలబడి మన అభివృద్ధికై మనము బాధ్యతతో పనిచేయవలసియున్నదనెడి విషయమును మనమింతలో విస్మరించరాదు. మన దేశమంతయు వైభవవంతమైనదై- మనకు కలసివచ్చి చిరుకుమారుడి చెట్లుండిననో మన మెల్లరము గంజుకొయ్యలమై విహరింపగోరుట వాంఛనీయముకాదు. అది యుక్తదాక్షిణ్యతయును గాదా వందదాయకము కాగలదు.

ఆచరణలోచించిన యీ నూతన సంస్కరణ వలన నేకొంచెమైనను ఇబ్బందిపడవలసిన వారు నిర్ణీతమైన వృత్తి వ్యాపారములు లేని వారే. మనదేశమున ఎక్కువమంది ప్రజలు దాదాపు 85% వ్యవసాయమువలన జీవనాధారమైన వృత్తులవలన జీవించుచున్నారు. ఇందు చాలమంది పేదవారు. విద్యాభివృద్ధి

నను మూడుగంటలకుమించి పాఠశాలలో విద్యాభ్యాసమునకై వినియోగించుట జరుగదు. మిగిలిన సమయమున పిల్లలు తప్పనిసరిగా బడిలోనుండి మనస్సు అన్యథాయుండి ఎప్పుడు బయటికిపోవుదామని ఉంటుంది. రెండవది, మూడవది తరగతులలో, అల్లరి చేయుచుండు టయే గాని ప్రాథమిక పాఠశాలలో బడిలో నుండు కాలమంతయు పఠనా కార్యక్రమమునకై వినియోగించుట జరుగదు. అట్లు నిరంతర వ్యాసంగము ఆటవిడుపులేని బాలబాలికలకు కాదు. అందుచేత బడిలో పఠనావిధానము నకు ముఖ్యావసరమైనంత కాలమే బడిలోనుండి మిగిలినకాలము నిర్బంధమునుండి, పూర్వపు కార్యక్రమమునుండి విడదీయుట బాలబాలి కలకు మంచిది. అధ్యాపకులను మాంద్య ఇందువలన ఉపాధ్యాయులకు తక్కువ

(10వ పేజీలో)

సిమెంటు రేకులు
మా వద్ద ఎల్లప్పుడు దొరకును
మారడుగు పెంచయ్యశెట్టి & బ్రదర్సు
సంతపేట — నెల్లూరు



'సవ్యాంధ్ర సుస్థిరత్వానికి కాంగ్రెస్‌కే మీ ఓటు'

'స్వతంత్ర అభ్యర్థిని బలపరచడం అరాచకాన్ని కొనితెచ్చుకోడమే'

23 వ తేది సాయంత్రం కాళహస్తి హైస్కూలు ఆవరణలో పెద్ద బహిరంగ సభ జరిగింది. అందు రాయలసీమ ప్రజలు పాల్గొన్నారు. సభకు చంద్రమౌళిగారు అధ్యక్షత వహించారు. ఆంధ్ర ప్రదేశ్ కాంగ్రెసు అధ్యక్షులు, కాంగ్రెసు అభ్యర్థి అయిన శ్రీ నీలం సంజీవరెడ్డిగారు గోదావరి బాధల భీభత్సాన్ని వివరించిన తర్వాత శ్రీ బెజవాడ గోపాలరెడ్డి, శ్రీ చంద్రమౌళి గార్లను సభికులకు పరిచయం చేశారు.

శ్రీ చంద్రమౌళి

మాజీమంత్రి శ్రీ కల్లూరి చంద్రమౌళిగారు కాంగ్రెసు అభ్యర్థిని బలపర్చవలయునని విజ్ఞప్తి చేస్తూ యిలా అన్నారు. "విప్లవాలు, రక్తపాతాలు జరిపి ఇతర దేశాలు స్వాతంత్ర్యాలను సాధించాయి. మన దేశములో కాంగ్రెసు గాంధీజీ నాయకత్వాన శాంతి మహత్తర సిద్ధాంతమైన సత్యాహింసలతో స్వరాజ్యాన్ని సాధించింది. స్వరాజ్యం రావడం ఒక ఎత్తు, దానిని సక్రమంగా నిర్వహించడం మరొక ఎత్తు. దానిని సంరక్షించుకొని, సక్రమంగా నడిపించుకోవలసిన బాధ్యత మనదైవున్నది. ఎన్నికల సమయం వచ్చేసరికి వ్యతిరేక పార్టీలు అనేక మాటలు చెప్పతారు. బాధ్యతలేని వ్యక్తులు తాత్కాలికంగా చెప్పే తియ్యని మాటల నమ్మి వోటును దుర్వినియోగం చేయకపోతే తర్వాత పశ్చాత్తాపపడుట ఖాయం. విశాలమైన దృష్టితో ఆలోచించి దౌర్జన్యం, బెదిరింపులు, బెదిరింపులతో పార్టీలు నడవటానికి వీలులేదు. ఈ దేశానికి పనికివచ్చేది కాదు. మన దేశ ప్రగతికి తోడ్పడేది కాదు. గత ఎన్నికలలో కమ్యూనిస్టులు ఎన్నో వాగ్దానాలు చేశారు. భూములు, ఆస్తులను యిస్తామన్నారు. కమ్యూనిస్టుల కల్లబొల్లి కబుర్లను నమ్మరాదు. దేశానికి నిర్దుష్టమైన ఒక ప్రణాళిక ద్వారా వారి ఆర్థికాభివృద్ధికి పనిచేయాలి. అంతేగాని కమ్యూనిస్టు వాగ్దానాలవల్ల ఏర్పడేది ఏమీలేదు. సేవాభావంతో పనిచేస్తున్నది కాంగ్రెసుమాత్రమే. అది ఒక నిర్మాణాత్మకమైన చరిత్ర, అనంతమైన త్యాగనిరతిగల సంస్థ. మన రాష్ట్రాన్ని మనము స్థాపించుకోబోతున్నాము. ఈ సమయంలో విశాలదృష్టితో ఆలోచించి కాంగ్రెసును బలపర్చకపోతే నూతన రాష్ట్రానికి చాలా చిక్కులు వస్తాయి. ఇది ఆంధ్ర ప్రజలకు పరీక్షాసమయంగా ఎంచి, కాంగ్రెసును బలపరచి సంజీవరెడ్డిగారికి అఖండవిజయాన్ని చేకూర్చగలరని కోరుతున్నాము."



శ్రీ కల్లూరు చంద్రమౌళి

కాళహస్తిలో సంజీవరెడ్డి గారిని బలపరుస్తూ ప్రచారం

శ్రీ గోపాలరెడ్డి

మాజీమంత్రి శ్రీ బెజవాడ గోపాలరెడ్డిగారు గంభీరోపన్యాసము చేస్తూ, కాళహస్తి ప్రజలు కాంగ్రెసును ఎందుకు బలపర్చాలో వివరిస్తూ ఇలా అన్నారు.

"ఎం. ఎల్. ఏలు కావాలని అంతా ప్రాకులాడే రోజులలో శ్రీ బలరామరెడ్డిగారు రాజీనామాచేసి ఎంతో ఔదార్యము చూపినందులకు వారిని హృదయపూర్వకముగ అభినందించుచున్నాను. వ్యతిరేక పార్టీలవారు వారిమీద అపవాదులు చేయుట చాలా విచారకరము. లోగడ స్వాతంత్ర్యపోరాటాలలో జైలుకెళ్లిన పట్టణానికి [illegible] మనదేశములో విద్యార్థులు చదువులువదలి, రైతులు పొలాలు వదలి అనేకకష్టాలుపడి, జైళ్లలో పడడం, బాధలుపడటం, మిమ్ములను మోసంచేయుడమా? స్వరాజ్యాన్ని తెచ్చాము. ప్రజల మీద విశ్వాసం వుండబట్టే వయోజనవోటింగు యిచ్చాము. మీరు వోటింగు సద్వినియోగం చేయాల్సివుంది. ఆయుదు సంవత్సరాలనుంచి కాంగ్రెసు ప్రభుత్వముచేస్తుంది. ధనికవర్గానికి అది మేలుచేసిందా? లేక మధ్యతరగతి ప్రజలకు సహాయం చేసిందా? ఆలోచించాలి. కార్వేటినగరం, కాళహస్తి, వెంకటగిరి రాజాలను తీసివేసింది. జమీందార్లను రద్దుచేశాము. సామాన్య ప్రజల ఆర్థికాభివృద్ధికి పంచవర్ష ప్రణాళికను అమలుజరుపుతుంది. ఏ పరిస్థితులలో కాంగ్రెసు రాజ్యానికి వచ్చిందో గుర్తుతెచ్చుకోండి. కరవు కాటకాలవల్ల, మతకలహాల మారణహోమములో మనకు రాజ్యమొచ్చింది. 1946 తర్వాత రాయలసీమలో అనావృష్టివల్ల పెద్ద క్షామమొచ్చింది. బెంగాలు క్షామము మాదిరిగా జరుగకుండా ఇతరదేశాలనుంచి ధాన్యాన్ని దిగుమతిచేసి ప్రమాదము వాటిల్లకుండా అరికట్టింది. మద్యపానమువల్ల పేదల కష్టార్జితమునుండి పాలిత 17 కోట్లు ప్రభుత్వానికి వచ్చేది. [illegible] కోట్లు, సేల్సుటాక్సు 7 కోట్లు మనకు వచ్చేవి. పేదలను రక్షించటానికి కాంగ్రెసు సంకల్పించి 17 కోట్ల నష్టముతో మద్యపాననిషేధాన్ని అమలుజరిపింది. ఇప్పటికి పెద్దపెద్ద పార్టీలు, రాజాలు దానిని తీసివేయాలంటున్నారు. మద్యపాననిషేధమంటే వారిమీద పన్నులభారం పెరుగుతుందని వారి భయం. హరిజనాభివృద్ధికి ప్రభుత్వం తీవ్రకృషి చేసింది. ప్రభుత్వములో అన్నివిధాల అగ్రస్థానమిచ్చాము. 15 వేలమందికి హరిజనహాస్టళ్ళు పెట్టారు. జీతాలు కట్టనక్కర్లేదు. హరిజనాభివృద్ధికి 1945 లో 29 లక్షలు ఖర్చుఅయితే 1952 లో 120 లక్షలు ఖర్చుచేశారు. దీనిలో సగంవరకు ఆంధ్రజిల్లాలలో ఖర్చుఅవుతుంది. ఇది మేలుచేయుట యంటారా? లేక మోసగించుటయంటారా? బ్రిటిషువారు 150 సంవత్సరాలలో 18 కోట్లుమాత్రం నీటిపారుదలకు ఖర్చుపెట్టారు. మనప్రభుత్వం అయిదు సంవత్సరాలలో 35 కోట్లు ఇరిగేషన్ సదుపాయాలకు, 89 కోట్లు ఎలక్ట్రిసిటీకి ఖర్చుపెట్టారు.

● కొరత 9 వ పేజీలో



శ్రీ బెజవాడ గోపాలరెడ్డి

గోపాలరెడ్డి, చంద్రమౌళి ప్రభృతుల ప్రబోధం

ఆలోచించాలి. ఈనాడు భారతదేశమే కాదు, ప్రపంచమే కాంగ్రెసుపై దృష్టిపెట్టింది. నెహ్రూజీ నాయకత్వానికి ఎదురుచూస్తుంది. మాటలుచెప్పడం, కేవలం ఆకర్షణకొరకు మాట్లాడటం కాంగ్రెసు సిద్ధాంతానికే వ్యతిరేకం. నిర్మాణయుక్తమైన నిర్దిష్టమైన కార్యక్రమంలో కాంగ్రెసు పురోగమిస్తుంది. శ్రీ సంజీవరెడ్డి గారికి, స్వతంత్ర అభ్యర్థి ఒకరు పోటీచేస్తున్నారు. వారికి పార్టీ ఏమిటి? లోక్ పార్టీ, కమ్యూనిస్టుపార్టీ, ఇంకా ఇతరపార్టీల మద్దతు ఉన్నదంటున్నారు. ఎన్నికైతే ఏపార్టీకి వారు కట్టుబడివుంటారు? వారిస్థితి హాస్యాస్పదంగా వుంటుంది. కమ్యూనిస్టులు మన దేశానికి తీవ్ర నష్టాలను కల్గించారు. వారికి రష్యా ఆదేశం కావాలి, కమ్యూనిస్టులది దౌర్జన్యపంథా. రష్యాలో అది జరుగు కావచ్చు గాని ఇండియాలో [illegible] వున్నారు. శ్రీ బలరామరెడ్డిగారి త్యాగనిరతి, ఔదార్యాన్ని మెచ్చుకోవలసిందిపోయి అనవసరపు అపనిందలువేయుడం శోచనీయం. [illegible] గొండితనం వహించాలంటే కాంగ్రెసును వోడించాలని మొదలైనవిజాదాలు వ్రాశారు. పవిత్రమయిన ఈ యాత్రాస్థలములో దేవునియందు మిమ్ములను అడుగుతున్నాను. 1885-లో జన్మించిన కాంగ్రెసు ఇంతవరకు ప్రజల మేలుకోసం కృషిచేసిందా? లేక మోసంచేయుటానికి కృషి చేసిందా? ఒక్కసారి మీరంతా ఆలోచించండి. స్వరాజ్యంకోసం అనేక సమరాలు కాంగ్రెసునడిపింది. అనేకకష్టాలను ఎదుర్కొంది. ప్రపంచచరిత్రలో లేనివిధంగా గాంధీజీ నాయకత్వాన పోరాటాలు నడిపింది. 1942-లో చాలా తీవ్రమైన విధానంతో అద్వితీయమైన విప్లవాన్ని శాంతియుతముగా నడిపింది.



కామనియానూనె

(రిజిష్టర్డు)

చాలకాలంగా మీకు ప్రియమైనది.

వెంట్రుకలు రాలుటను అరికట్టును. వెంట్రుకల మొదళ్ళమీద పనిచేసి వానిని ఆరోగ్యవంతముగా - నల్లగా ఉంచును. మెదడును చల్లగానుంచి నేదతీర్చును.

* * *

రెండు ఆకార [illegible]

ANGLO INDIAN DRUG & CHEMICAL Co.,
283, Jumma Masjid - P. O. Box 2082,
BOMBAY-2.

నెల్లూరులో నాటక పోటీలు

ఆవేదన, అశాంతే అన్ని నాటకాల్లో ప్రతిబింబించినవి

ఈ నెల 21, 22, 23 తేదీలలో యీ కళాపరిషత్తు నెల్లూరు పురమందిరాన ఆలిండియా కోవిదులు శ్రీ శరాయు యేయ్యంగారుల గారధ్యక్షతన, జిల్లాజడ్జి, ప్రజాహిత కార్యదర్శి శ్రీ బి. వి. హెచ్. నారాయణమూర్తిగారి ప్రారంభోత్సవముతో ఘనముగా జరిగినవి.

బహుమతులు

నాలుగు బహుమతులు ఏర్పరచబడినవి. ఉత్తమ నాటకము, ఉత్తమ నాటిక, ఉత్తమ నటుడు, ఉత్తమ నటి యీ నాలుగువున్నాయి. (1) ఉత్తమ నాటకముగా గుమాస్తాకును, (2) ఉత్తమ నాటికగా వెంకటగిరి కల్చరల్ అసోసియేషన్సు నిరాశా ప్రొడక్షన్ నెం 1 కును, (3) ఉత్తమ నటుడుగా ప్రగతి ఆర్ట్ థియేటర్సువారి ప్రగతి నాటకములోని పిచ్చివాని పాత్రధారి పెదబ్బాయి (యన్. వి. సుబ్బారావు)కిని, (4) ఉత్తమ నటిగా నెల్లూరు పొట్టి టెలిగ్రాఫ్ వారి "ఆత్మహత్య" లో కామాక్షి పాత్రధారి ఏ. యస్. సరోజ గారికిని లక్ష్మీనర్సారెడ్డిగారధ్యక్ష్యమున డాక్టర్ లక్ష్మీగారిచే బహుమతులొసంగబడినవి.

ఈ పోటీలో పాల్గొన్న ప్రదర్శనాలను గూర్చి:-

పేదజీవి

ఏమీ రుచించలేదు. పూర్తి కృషి, మంచి తర్ఫీదు అవసరం.

ఎవరు దొంగ

ప్రదర్శకులు - దామరమడుగు యువక బృందమువారు. భార్యాబిడ్డలతిండికి లేమనులో గింజలు దొరక్క అన్నం దొంగిలించి తెచ్చిన భార్యాబిడ్డలు కాపీలోపడి చనిపోగా పోలీసులకు చిక్కిన ఒక నిరుపేద యొక్క ఆవేదన యిందులో యితివృత్తము. ఇందు లేవ దింగ్ విధానముయొక్క వెరుగులను చిత్రించుటే సిరియుద్దేశ్యము. నటకులు యువకులయ్యు అత్యద్భుతంగా నటించారు. ఎక్కువ బహుమతులుండిన యిందు దొంగపాత్రధారి బహుమతికి యోగ్యుడు.

వాస్తవము

ప్రదర్శకులు నెల్లూరు సీతారామాంజనేయ నాట్యమండలివారు. ఇతివృత్తము నవయువకులై వాంగ్రెసు ఉరుభాలను కనిలించుకొని స్వార్థమున్నై యుండగమునే చేయు వ్యక్తులు నిమర్శింపబడిరి. ఇందు నటకులు బహియించారు, అతని అనుచరుడు నటుచున్న పాత్రధారులు పరిశంసనీయముగా నటించిరి.

పేవ్‌మెంటు

నెల్లూరు యంగ్ ఆర్టిస్ట్సు అసోసియేషన్ వారి తొలినాటిక. బిచ్చగాండ్రు, వారి దౌర్భాగ్యము, భాగ్యవంతులైన యువకులకు వారిపట్ల అసహ్యము - ఇది యిందు చిత్రింపబడిన దృశ్యము. ఇందులో భిక్షకుడుగా ఖాదర్ అద్భుతంగా నటించాడు.

ప్రగతి

ఇది నెల్లూరు ప్రగతి ఆర్ట్ థియేటర్సువారి రెండవనాటిక. ఇందు ఉత్తమనటుడుగా బహుమానాన్ని పొందిన పెదబ్బాయి (యన్. వి. సుబ్బారావు) పిచ్చివానిపాత్ర ధరించి చూపిన నటనా చాతుర్యము అన్ని విధాల ఒప్పి యుండినది. బహుమతికి తప్పక అర్హుడే.

ప్రేమ

ఇది నెల్లూరు సరస్వతీ నాట్యమండలివారి దృశ్యము. ఈ వ్యంగ్య రచన దృశ్యానికేమీ ఉపకరించలేదు. చప్పగా వున్నది.

గుమాస్తా

ఇది నెల్లూరు ఆర్ట్ థియేటర్సువారి ప్రదర్శనము. సినిమారంగమునకు కూడా ఎక్కిన ఈ ప్రయనాటకంగా పరిగణింపబడినది. ఇందు ప్రత్యేక ప్రశంసార్హులు గోపీ పాత్రధారి సుందర్, శశి పాత్రధారి యస్. సరోజినీదేవి గార్లు వీరికి ఒడ్డికలు తక్కువైనందువలనా, సంభాషణలు కంఠస్థం లేనందువలనా వారి సామర్థ్యము కొంత తగ్గుపడినది. అది దిద్దుకుంటే మున్ముందు ప్రథమశ్రేణికి చెందదగుదురు.

ప్రగతి

23 తేది దామరమడుగు యువజన కళాభ్యుదయ నిలయంవారి ప్రగతి తొలినాటిక. ఇతివృత్తము రుచికరంగా లేదన్నారు ప్రేక్షకజనమంతా.

ఆత్మహత్య!

ఈనాటి రెండవనాటిక-పొట్టి టెలిగ్రాఫ్ వారి "ఆత్మహత్య". ఇందు ఆత్మహత్య రిహార్సల్సు, దుర్భాగ్యవంతుని విరహోత్సుకుడు ఒక భాగ్యవంతుడైన యువకుడు నాటకసమాజములోని స్త్రీ పాత్రను ప్రేమించి వారిచే భంగపడుట ఇతివృత్తము. ఇందు కామాక్షి పాత్రధారి ఏ. యస్. సరోజ చక్కగానటించి ఉత్తమ నటిగా పరిగణింపబడి బహుమానం పొందినది. తక్కిన నటకులుగూడా యథోచితముగా నటించిరి. హాస్యరసం రుచికరంగా చొప్పించబడింది. మొత్తానికి నాటిక రమ్యంగా సాగించింది.

నిరాశా ప్రొడక్షన్ నెంబరు 1

సినిమా పిచ్చినియుగు విద్యార్థినియగు యువతి మద్రాసుచేరి తనవగలను, రూ 16000/- ధనాన్ని సినిమా తరిళ్ళిపునుగూర్చి ఏమీ తెలియని యువపురి వ్యక్తులచేత చిక్కి ధనాన్ని కోల్పోవుట - ఆమె తండ్రి పోలీసుకు రిపోర్టు యిచ్చుట - పోలీసులకు చిక్కిన ప్రొడ్యూసరు, కవియొక్క స్థితిగతులను చిత్రించినదే ఈనాటిక. ఇందు నరికొత్త డైరెక్టరు, ఇద్దరు రాత కవులు, ఒక సంగీత దర్శకుడు ఉద్యోగాలకై రావడం - వీరి యోగ్యతలను ఎట్లు పరీక్షింపవలెనో తెలియక తడబడిన ప్రొడ్యూసరూ, కవుల తొట్రుపాటూ, హృదయంగమముగా చిత్రింపబడినది. ఇందు కవియగు శర్మ పాత్ర ప్రత్యేక నటనాకౌశలమును యిచ్చారు. ప్రొడ్యూసరు పాత్రధారియగు కేలు యీ నాటిక రచయిత అని ఎరిగినప్పుడు ఎల్లరు సంతోషపడిరి. సంభాషణలు కంఠస్థం చేసినందున తడువుకోకుండా సంభాషించడం, ఉత్తమంగా నటించడం, ఏ ఒక్కరూ చిన్నలోపం లేకుండా వ్యవహరించడం చూస్తే ఈ నాటిక రచనలోనూ, ప్రదర్శనలోనూ ఎక్కువ శ్రద్ధ తీసుకొన్నట్లు స్పష్టంగా కనబడుచున్నది.

త్రి-డీ ఎక్స్‌రే పద్ధతి

ఎక్స్‌రే ఛాయాచిత్రాలను త్రి-డి చిత్రాల పద్ధతిలో తీసే విధానాన్ని ఒక అమెరికన్ ప్రొఫెసర్ కనిపెట్టాడు. దీనిలో ఎముకల స్వరూపం, శరీరంలోపలి వివిధ అంగాల పరిమాణం స్పష్టంగా కనిపిస్తుంది. రోఛెస్టర్ విశ్వవిద్యాలయంలో రేడియాలజీ ప్రొఫెసర్ డాక్టర్ జార్జరామ్సే, తాను కనుగొన్న ఈ పద్ధతివల్ల రోగ నిదానానికి, పరిశోధనకు ఇతోధికావకాశాలు లభించగలవని విశ్వసిస్తున్నారు.

చిత్రజగత్

మల్హార్

ప్రేమనాథ్ మనిషా? రాక్షసా?

ప్రేమనాథ్ - బీనారాయ్‌లకి శిశూదయం అయిందని పాఠకులకి తెలుసు. శిశువు అవయవాలు చాలా సున్నితంగా ఉంటాయి. వెంటనే ఎంతటి జాగ్రత్తలు మనవాళ్లు తీసుకుంటారో అందరికీ తెలుసు. నటుడు ప్రేమనాథ్‌కి కొడుకు పుట్టేడని అన్ని పత్రికలూ ప్రచురించాయి. బావుంది. బీనారాయ్ - ప్రేమనాథ్ లకు కొడుకుగా పుట్టిన ఆచిన్నారిచిట్టి శిశువుకి గొప్ప పబ్లిసిటీయె లభ్యమైంది.

యింతలో పోక - ఆ చిన్న శిశువుని సెల్యూలాయిడ్‌లోకి ఎక్కించాలన్న సంకల్పముతో - శిశువుమీదకి కాంతివంతమైన దీపాలను వేసి ఫిలింతియ్యడంచూస్తే - తండ్రియైన ప్రేమనాథ్ మనిషా? - రాక్షసా అని ప్రశ్నించాల్సి వస్తోంది. శిశువుయొక్క సున్నితమైన అవయవాలమీదకి అంతతీక్షణమైన కాంతిని వదలి ఫిలింతియ్యడం రాక్షసకృత్యం అనిపించదము లేదు?

ఫిలింనటులు - పబ్లిసిటీ వ్యామోహంతో ఇలా చెయ్యడం ఘోరమే కదా!

హాస్పిటల్‌లోని స్త్రీరోగిపై పోలీస్‌ఉద్యోగి అత్యాచారం

మహాన్ నిర్మించిన "ప్రపంచం" చిత్రాన్ని మీరు చూసేవుంటారు. అందులో వున్న సన్నివేశాన్ని, కాదు - విపరీత సన్నివేశాన్ని ప్రదర్శించడానికి పోలీసుకమీషనరు యెలా అంగీకరించారో అర్థంకాకుండా వుంది. సెన్సార్ సభ్యులలో ఒకడైన పోలీసుకమీషనరు - ఈ సన్నివేశ ప్రదర్శనకి అడ్డుచెప్పకుండా యెలా అంగీకారాన్ని వెలిబుచ్చారో. పోలీసుశాఖ గౌరవప్రపత్తుల్ని రక్షించాల్సినబాధ్యత పోలీస్ కమీషనర్‌ది కాదాఅని అడుగుతున్నాము.

'ప్రేమ' ఆత్మహత్యావ్యవహారాన్ని దర్యాప్తు చెయ్యడంకోసం వచ్చిన పోలీసుఉద్యోగి తాను డ్యూటీలో వున్న సంగతే మరచిపోయి తన విధ్యుక్తధర్మాన్ని వదిలేసి, ఆమెను కామించి, బలాత్కారించే సన్నివేశం - పోలీసుశాఖపై ప్రజల్లో ఎలాటి నీచాభిప్రాయాన్ని కలిగిస్తుందో సెన్సార్ ఊహించలేకపోవడం శోచనీయమేమరి. అందులోనూ, హాస్పిటల్‌లో, 'పేషెంట్' గా పడుకొని వున్న స్త్రీని, డ్యూటీయూనిఫారంలో వున్న పోలీస్ ఇన్‌స్పెక్టర్ బలాత్కారం చెయ్యడాన్ని - తెరమీద ప్రజలకి ప్రదర్శించడం ఎంతబావుంది? ఆంధ్రరాష్ట్రావతరణసమయంలో పోలీసుశాఖని ఎంత నీచంగా ఈ చిత్రం చిత్రిస్తోంటో చూడండి.

ప్రజల్ని అత్యాచారాలనుంచి రక్షించాల్సిన బాధ్యతవున్న పోలీసు ఆఫీసరే ఇలా ప్రవర్తించినట్లు సినిమాలో చూపడాన్ని - కమీషనర్ కాని, ప్రభుత్వంకాని, సెన్సార్‌గాని ఎలా ఊరుకున్నారూ?

పోలీసుశాఖమీద-ప్రజలకి విశ్వాసము, గౌరవము ఉండాలికదా. అది వున్ననాడే పోలీసు ప్రజారక్షకులు కాగలరు. ఆ గౌరవవిశ్వాసాలను ప్రజాహృదయంలోంచి తొలగించే సన్నివేశాలను మనం చిత్రాల్లో చూపితే - పోలీసుశాఖని అవమానించడం కాదా?

"ప్రేమ" ప్రేమవిలువని ప్రేక్షకులకి చూపించడంకోసం-అక్కడ పోలీసు ఇన్‌స్పెక్టర్ చే పెట్టడం అనవసరం. మరొకరమైన ఏ పాత్రనిపెట్టినా, ఏ సన్నివేశాన్ని పెట్టినా ప్రేక్షకులు, ఆమె ప్రేమవిలువని, సులభంగా తెలుసుకోగలరు.

పోలీసుశాఖని అవమానించే ఈచిత్రంలోని ఈసన్నివేశాన్ని సెన్సార్‌గాని, పోలీసుకమీషనరూ, మారి మరొకమారు సెన్సార్ చెయ్యాల్సిన అగత్యం ఉందని హెచ్చరిస్తున్నాము.

ప్రీమియర్ చిట్ కార్పొరేషన్ లిమిటెడ్

మద్రాసు

నెల్లూరు అత్తితోట అగ్రహారంలోని ప్రీమియర్‌బ్యాంక్ ఆఫ్ ఇండియా ఆవరణములోవుండు, ప్రీమియర్ చిట్‌కార్పొరేషన్ లిమిటెడ్ (మద్రాసు) నెల్లూరుశాఖ తరపున రూ 2000, రూ 1000, రూ 500, రూ 250 ల చీటీలు ప్రారంభించబడును.

దరఖాస్తుకు ఆఖరుతేది 10—9—1953

పాట తేది 24—9—1953

(బోర్డు అనుమతిని)

డాక్టర్ యస్. రఘునాధసింగ్
డైరెక్టరు

నెల్లూరు
25-8-53

పర్యాలోకనం

★ కాశ్మీర్ విషయంలో ప్రధానుల ఒడంబడిక
★ ఢిల్లీపార్లమెంటులో ఆంధ్రరాష్ట్రంబిల్లు
★ ఇరాక్‌లో టూడేపార్టీ ప్రాబల్యం వహిస్తుందా?
★ స్వాతంత్ర్యమడిగిన నవాబుకు దేశబహిష్కారం

కాశ్మీర్ భవితవ్యం

ఎట్టకేలకు కాశ్మీర్ భవితవ్యాన్నిగూర్చి ఇండియా - పాకిస్తాన్ ప్రధానులు ఒడంబడిక చేసుకున్నారు. ఈ ఒడంబడిక ప్రకారం కాశ్మీర్ ప్రజలు ఇండియన్ యూనియన్‌లో చేరవలెనా? లేక పాకిస్తాన్‌లో చేరవలెనా. అన్న తమ భవిష్యత్తునుగూర్చి నిర్ణయించుకోగలరు. అందుకు నిష్పాక్షికమైన ప్లెబిసైట్ ద్వారా వారి అభిప్రాయం తెలిసికోలడం తుంది. 1954 ఏప్రిల్‌లోగా ప్లెబిసైట్ వ్యవహార్త నియోగం ఏర్పడుతుంది. ఈలోగా 'ఆజాద్ కాశ్మీర్' సేనలను రద్దు చేసేందుకు, యుద్ధకారకుణపరిపద్దులకు ఇరుపైపుల ఎంతసైన్యం ఉండాలనే విషయమై కప్పందం జరగవలసి యున్నది. కాశ్మీర్ సమస్యను ప్రజాస్వామ్య రీతుల్లో నిష్పక్షపాతుల పర్యవేక్షణలో ఎటువంటి భయాందోళనలు లేకుండా శాంతియుతంగా పరిష్కరించుటకు నెహ్రూ-మహమ్మదాలీ విధానము అంగీకరించడం గొప్ప విషయం. కాశ్మీరును విభజించడానికి జరుగుతూ వచ్చిన ప్రయత్నాలన్నీ వీనిలో భగ్నమయ్యాయి. అయిదారు సంవత్సరాలుగా ఇండియా పాకిస్తాన్ ప్రధానులు తమ అనుభవాలనుంచి నేర్చుకున్న గుణపాఠాల ఫలితమే యీ ప్రయత్నం. ఈ విధానాన్ని కాశ్మీర్ ప్రజలు ఆమోదిస్తున్నట్లు స్పష్టమౌతున్నది. ఎంతో కాలంగా భారత పాకిస్తాన్ ప్రజలు ఎదురుచూస్తున్న పరస్పరస్నేహ సామ్యాద్భావాలు యిప్పటికి కొలదినాడం ప్రశంసనీయమైన విషయం. నెహ్రూ-మహమ్మదాలీల ఒడంబడిక ఒక చిహ్నార్థక సంఘటన అనేందుకు సందేహమేమీలేదు.

* * *

ఆంధ్రరాష్ట్రబిల్లు

ప్రజాసభలో ఆంధ్రరాష్ట్రంబిల్లు పై జరిగించబడిన చర్చలలో విపరీత వింత ధోరణులు బయల్పడినవి. ఆ సభలు ఆంధ్రరాష్ట్ర నిర్మాణంలోని బిల్లు కర్తవ్యాంశాలపై చర్చించకుండా, ప్రజా సభలోని పార్లమెంటు సభ్యులు కొందరుగా చీలి- ఒకటి భాషా ప్రయుక్త సిద్ధాంతాన్ని వ్యతిరేకించే ముఖాగాను, కొందరు భాషారాష్ట్రవాదులవర్గంగాను చర్చలలో పాల్గొన్నారు. వింధ్య పర్వత శ్రేణులు కావలనున్న హిందూస్థాన్ ప్రాంత సభ్యులందరు (కమ్యూనిస్టులు మినహా) కాదు భాషాప్రయుక్త పార్టీతత్వానికే ఎదిరించారు. కర్నూలు కృపాలసీలు అభివృద్ధినిరోధక వైఖరి వహించి మతకర్కశులను ప్రోత్సహించి భాషారాష్ట్ర వాదమనూ - అన్ని రాష్ట్రాలు విశాల హైకోర్టు స్థలమొక్కడనుండవలసుంటుందని విశాలాంధ్ర నిర్మాణాన్ని ఎగతాళిచేసారు. వీరంతా ఒకే భాషము - హిందీని బలవంతంగా ఇతర భాషల వారి నెత్తినరుద్దాలనే కురచాంతార భావాలను వ్యక్తంచేశారు. వీరి వివాదములను గాడ్గిల్ ఖండిస్తూ మన జాతీయోద్యమ మూలసూత్రాలను, పురాదులను రెండిస్తున్నారని, కృపాలసీ బ్లూల బృందం పిచ్చివాళ్లని, వారు మాట్లాడేది వారికే తెలియదని అవహేళనచేసారు. భాషా ప్రయుక్త రాష్ట్రాలు లేక పక్షపాతమధినిస్తున్న అంధ్ర, మహారాష్ట్ర, కన్నడ, ముళయాళ సభ్యులు, హైదరాబాదునుండి వచ్చినవారు పార్టీ విభేదాలతురచి, భాషాప్రయుక్త రాష్ట్ర విధాన జరగాలని వాదించారు. కేంద్రప్రభుత్వంయొక్క భాషాప్రయుక్త రాష్ట్ర నిర్మాణ వ్యతిరేక వైఖరికి, ఆంధ్రరాష్ట్రంబిల్లు గురయి ఆంధ్రుల కన్నివిధాల అభ్యంతరం చేయుటకుద్యమించారు. ఒక సంకుచిత దృష్టిబిలేకెడ్ రాష్ట్రాన్ని మన కంటగట్టచూస్తున్నారు. లేనివారి అరబల మహత్తైన మద్రాసు కాసవసభ్యులు విడిచిన సమంజసమైన కసిస కోర్కెలను కేంద్రం తిరస్కరించి యుండేకి కాదేదు.

* * *

ఇరాక్ రాజకీయ కల్లోలం

ఆదివారం ఇరాక్‌లో రాజ్యాధికారి 'షా' కేలబహిష్కరణ కావడం, తర్వాత మన వెంటనే మిలిటరీ ప్రోత్సాహంతో కుట్రజరిగి మంత్రివర్గం బలవంతంగా రాజీనామా చేయడం జరిగింది. మొహాదిక్ అరెస్టుచేయబడ్డాడు. ఇరాక్‌లోని యిరాకియా క్లిష్టకర అమెరికా రాయబారి లూయ్ హెండర్సన్ పరిస్థితిని మందంటున్నాడు. మొహాదిక్ ఇరాక్‌లో పలుకుబడిగల జాతీయనాయకుడు. ఇరాక్‌లోని వైరుల బలం యితని కొక్కటేవుంది. ఇరాక్‌లోని వామపక్ష రాజకీయ పార్టీయైన టూడేపార్టీ అండదండలతోనూ మొహాదిక్ వున్నది. కొద్దిరోజుల్లో ఇరాక్ పార్లమెంటు 'బుల్లెట్'ను రద్దుచేసి కొత్తలో ఎన్నికలు జరిపించాలని మొహాదిక్ నిర్ణయించాడు. దీనితో 'షా'కు అమెరికావారికి ఇరాక్‌లోవ్యాపిస్తులతో కూడిన టూడేపార్టీ చేతుల్లోకి రాజ్యాధికారం పోతుందని భీతి ఆవహించింది. దాని ఫలితమే మొహాదిక్‌పై 'షా', అమెరికన్ల కుట్ర. ప్రస్తుతం కొహీదీ మిలిటరీ ప్రభుత్వం రాజ్యాధికారం సంగించినా కొంతకాలానికైనా ఎన్నికలు జరిపించక తప్పదు. ఆనాడు పర్షియా రాజకీయానికే మూప్యరేఖపడేనా! ఇరాక్‌లో అమెరికాసేవలు, టాంకులు, విమానాలు ప్రవేశించడంతో కమ్యూనిస్టు మరీ క్లిష్టమై పోయింది. 1921 ఇరాన్ - రష్యా ఒడంబడిక ప్రకారం బలవంతసేవలు ఇరాక్‌లో ప్రవేశిస్తే రష్యాసేవలు కూడా ఇరాక్‌లో ప్రవేశించి వచ్చునని వుంది. ఈ స్థితిలో రష్యా ఎత్తుపైత్యం ఇరాక్‌లో ప్రవేశించే ప్రమాదమున్నది. అక్కడ జరిగే భవిష్య, భవిష్యత్ పరిణామాలు పశ్చిమాంధ్ర పరిస్థితికి కూడా మార్గదర్శకాలు ప్రమాదకరంది.

* * *

మొరాక్కో సమస్య

మొరాక్కో ఉత్తరాఫ్రికాలోని స్పెయిన్ పలసరాజ్యము. స్పెయిన్‌వారి దాస్యమునుండి విముక్తికొందుటకు మొరాక్కో ప్రజలు స్పెయిన్ సామ్రాజ్యవాదులకు వ్యతిరేకంగా పోరాటం సాగిస్తూవచ్చారు. వారు "విభజించి పాలించడం" అన్న సామ్రాజ్యవాదనీతికి గురియైనారు. జాతీయకేంద్రులు బలపరచిన కారణంవల్ల మొరాక్కో సుల్తాన్ సిద్ధి మహమ్మద్ అధికారంలో వుండడం స్పెయిన్‌కు ఓర్వలేకపోయింది. మొరాక్కోలో అరబ్బులు, బర్బరులు ముఖ్యమైన జాతులు. వారిమధ్య కలతలను రెచ్చగొట్టి స్పెయిన్‌వారు మొరాక్కోలో బర్బరులకు ప్రత్యేకరాజ్యం ఏర్పరచవచ్చును. బర్బరు తెగవారిని సుల్తాన్‌పై తిరుగుబాటుకు పురికొల్పి, అంతర్యుద్ధాన్ని లేకుండా చేయాలన్న మిషపై మొరాక్కోసుల్తాన్ సిద్ధి మహమ్మదును పదభ్రష్టుచేసి కటుంబసమేతంగా ఆత్మవసం చేశాంతరాజకి పంపింది. ఇతని స్థానంలో వయోవృద్ధుడైన ఆయన పినతండ్రి సిద్ధి మహమ్మద్ బెన్ మూశే అరాఫా కొత్త సుల్తానుగా ప్రకటించబడ్డాడు. ఇతడు శాంతమూర్తియైన వ్యక్తి. స్పెయిన్‌వారితోలో కీలుబొమ్మ మొరాక్కో ప్రజలకోరాదు, చుట్టు ప్రక్కల నున్న ఆఫ్రికా, ఆసియా ఖండాల ప్రజలు స్పెయిన్ సామ్రాజ్యవాదనీతిని ఖండిస్తున్నారు. మొరాక్కోసమస్యను అరబ్, ఆసియారాజ్యాలు భద్రతాసమితికి తీసుకెళ్ళినవి. కాని స్పానిష్ సంబంధించిన అంతరంగిక వ్యవహారమని ఈ సమస్యను చర్చించడానికి భద్రతాసంఘం నిరాకరిస్తే అపహాస్యం పాలౌతుంది. అక్కడ్యాల అటుబస్తువుగానే దానిని ప్రపంచం భావిస్తుంది. మొరాక్కో సమస్యను కొంతవరకు పరిష్కరించుకోవలసి వుంటుంది. ఇండియా లోని కొన్నిపత్రికలు, యితర అభివృద్ధి రాజ్యాలనుగూర్చి అమెరికా పత్రికలిస్తున్నంత వివరాలనుగూడా మన పత్రికుల్లో యివ్వకపోవడం విచారకరం. అలాంటి సందర్భాలలో కేంద్ర, రాష్ట్ర పత్రికుల్లో మన సమాచార శాఖలు వుండి నిరుపయోగమేం వన్నమాట!

మన సమాచార శాఖలకు పత్రికార విధానమేమో తెలియదు. ప్రజల ఆకర్షించగల విధానం వీరికి లేనిగా అలవడ్డట్టు కనపడదు. ఇటీవల అమెరికాన్లు యిండియాలో వివిధ భాషలలో పత్రికలిస్తున్న పత్రికలను బులిటిన్లను చూసైనా మనవారు నేర్చుకోవలసి వుంటుంది. ఇండియాలోని కొన్నిపత్రికలు, యితర అభివృద్ధి రాజ్యాలనుగూర్చి అమెరికా పత్రికలిస్తున్నంత వివరాలనుగూడా మన పత్రికుల్లో యివ్వకపోవడం విచారకరం. అలాంటి సందర్భాలలో కేంద్ర, రాష్ట్ర పత్రికుల్లో మన సమాచార శాఖలు వుండి నిరుపయోగమేం వన్నమాట!

మన సమాచార శాఖలకు పత్రికార విధానమేమో తెలియదు. ప్రజల ఆకర్షించగల విధానం వీరికి లేనిగా అలవడ్డట్టు కనపడదు. ఇటీవల అమెరికాన్లు యిండియాలో వివిధ భాషలలో పత్రికలిస్తున్న పత్రికలను బులిటిన్లను చూసైనా మనవారు నేర్చుకోవలసి వుంటుంది. ఇండియాలోని కొన్నిపత్రికలు, యితర అభివృద్ధి రాజ్యాలనుగూర్చి అమెరికా పత్రికలిస్తున్నంత వివరాలనుగూడా మన పత్రికుల్లో యివ్వకపోవడం విచారకరం. అలాంటి సందర్భాలలో కేంద్ర, రాష్ట్ర పత్రికుల్లో మన సమాచార శాఖలు వుండి నిరుపయోగమేం వన్నమాట!

మన సమాచార శాఖలకు పత్రికార విధానమేమో తెలియదు. ప్రజల ఆకర్షించగల విధానం వీరికి లేనిగా అలవడ్డట్టు కనపడదు. ఇటీవల అమెరికాన్లు యిండియాలో వివిధ భాషలలో పత్రికలిస్తున్న పత్రికలను బులిటిన్లను చూసైనా మనవారు నేర్చుకోవలసి వుంటుంది. ఇండియాలోని కొన్నిపత్రికలు, యితర అభివృద్ధి రాజ్యాలనుగూర్చి అమెరికా పత్రికలిస్తున్నంత వివరాలనుగూడా మన పత్రికుల్లో యివ్వకపోవడం విచారకరం. అలాంటి సందర్భాలలో కేంద్ర, రాష్ట్ర పత్రికుల్లో మన సమాచార శాఖలు వుండి నిరుపయోగమేం వన్నమాట!

మన సమాచార శాఖలకు పత్రికార విధానమేమో తెలియదు. ప్రజల ఆకర్షించగల విధానం వీరికి లేనిగా అలవడ్డట్టు కనపడదు. ఇటీవల అమెరికాన్లు యిండియాలో వివిధ భాషలలో పత్రికలిస్తున్న పత్రికలను బులిటిన్లను చూసైనా మనవారు నేర్చుకోవలసి వుంటుంది. ఇండియాలోని కొన్నిపత్రికలు, యితర అభివృద్ధి రాజ్యాలనుగూర్చి అమెరికా పత్రికలిస్తున్నంత వివరాలనుగూడా మన పత్రికుల్లో యివ్వకపోవడం విచారకరం. అలాంటి సందర్భాలలో కేంద్ర, రాష్ట్ర పత్రికుల్లో మన సమాచార శాఖలు వుండి నిరుపయోగమేం వన్నమాట!

ప్రజలకు తెలియని ప్రణాళిక!

ప్రజలలో నూటికి 95 మందికి తెలియదట!

అఖిలభారత కాంగ్రెస్ కమిటీచే ప్రచురింపబడే ఒక పత్రికలో అమలులోవుండే మన పంచవర్ష పథకాలనుగూర్చి ఒక పార్లమెంటు సభ్యుడు కొన్ని ప్రశ్నలను నిర్మొహమాటంగా లయటపెట్టాడు.

దీనివల్ల రాష్ట్రంలోని దర్భాంగా జిల్లాలో మధుపాని అనే సబ్‌డివిజన్‌లో యస్. యస్. మిశ్రా అనే పార్లమెంటు సభ్యుడు ఒక మహాజనసభ జరిపి, పంచవర్ష ప్రణాళికనుగూర్చి ఒక పత్రిక ప్రశ్నావళిని తయారుచేసి, సమాచారం సేకరించాడట దానిఫలితంగా నూటిలో 95 మంది ప్రజలకు పంచవర్ష ప్రణాళికంటే ఏమిటోగూడా తెలియదని, అసలు అలాంటి ప్రణాళికొకటి వుందనేదిగూడా తెలియదని; మిగత ఆయిదుమందికి మాత్రం అది ఎప్పుడో పథకం పెట్టబడిందనే సందేహాస్పదమైన అభిప్రాయం వెంకటుందని తేలిందట.

ప్రజలకు తెలియని యీ పంచవర్ష ప్రణాళిక యిక విజయవంతమయ్యేదెట్లా? దీనినిబట్టి యింత కాలంగా విరంతరం ప్రణాళికనుగూర్చి మహమంత్రులు చేస్తూంటిన ప్రచారం అంతాలోపే వన్నమాట! మన కేంద్రప్రభుత్వానికి, రాష్ట్ర ప్రభుత్వాలకవున్న సమాచార శాఖలు వుండి నిరుపయోగమేం వన్నమాట!

మన సమాచార శాఖలకు ప్రచార విధానమేమో తెలియదు. ప్రజల ఆకర్షించగల విధానం వీరికి లేనిగా అలవడ్డట్టు కనపడదు. ఇటీవల అమెరికాన్లు యిండియాలో వివిధ భాషలలో పత్రికలిస్తున్న పత్రికలను బులిటిన్లను చూసైనా మనవారు నేర్చుకోవలసి వుంటుంది. ఇండియాలోని కొన్నిపత్రికలు, యితర అభివృద్ధి రాజ్యాలనుగూర్చి అమెరికా పత్రికలిస్తున్నంత వివరాలనుగూడా మన పత్రికుల్లో యివ్వకపోవడం విచారకరం. అలాంటి సందర్భాలలో కేంద్ర, రాష్ట్ర పత్రికుల్లో మన సమాచార శాఖలు వుండి నిరుపయోగమేం వన్నమాట!

Car for Sale !!

Vauxhall - 1938 Model - 25 H. P.
In Perfect Condition - Available for Rs 4000/- or near offer.
Contact - D. GURUNATHAM NAIDU.
Sri Rama Press. NELLORE.

కాలం మారిపోయింది!

★ ★ ★

కాలంతోపాటు నాగరకత
దానంతట దేమారుతున్నది
దాన్ని గమనించినవారే నవనాగరికులు!
వారి అభిప్రాయాల ననుసరించి
నడచుకునేది మేమే!

లక్కీస్టోర్సు - నెల్లూరు

గోదావరి వరద భీభత్సం!

వరదలుతీసినతర్వాత రోజులు గడచినకొద్దీ గోదావరీతీర ప్రాంతాలనుండి అన్నటి పల్లెలకు పట్టణాలకు సంభవించిన నష్టంగూర్చి దారుణ మైన వార్తలు వినవస్తున్నాయి. అయినా, యిప్పటికీ వరదప్రాంతాల భయంకర స్వరూపం గాని, కలిగిన అపారనష్టంగాని లోకానికి తెలియరాలేదని, లెక్కలు రాలేదనే చెప్పవలసి యుంది. ప్రాణనష్టం అంచనాకంటే తక్కువగా వుండదనుకున్నట్లే శుభసూచన.

వరదదెబ్బతిన్న అన్ని ప్రాంతాలను స్వయముగా వెళ్ళి చూడడానికి ఎంతప్రయత్నించినా ఎవరికీ సాధ్యపడడంలేదు. ఇప్పటికీ జలప్రళయం మధ్య చిక్కుబడి బాహ్యప్రపంచంతో సంబంధాలు తెగిపోయిన గ్రామాలెన్నో వున్నవి. కేవన్యూబోర్డుసభ్యుడు శ్రీ సత్యరాఘవ చెప్పిన ప్రకారం 'చెన్నరాజధానిచరిత్రలోనే ఇదివరకెన్నడూ ఇంత ఘోరవిపత్తు సంభవించియుండలేదు' అన్నమాటలే చాలు - ఘోరాతిఘోరమైన ప్రమాదం గోదావరీతీరప్రాంత ఆంధ్రజాతికి కలిగినట్లు తెలపడానికి. ఒక్క చెన్నరాష్ట్ర చరిత్రలోనేకాదు - దేశచరిత్రలోనే యింతటి ఘోరమైనప్రమాదం సంభవించియుండలేదనిపిస్తుంది. వందలకొలది గ్రామాలు నీటమునిగినవి. మునిగిపోయిన గ్రామాలు నాటికి లోంకైపార్కు పూర్తిగా దెబ్బతిన్నాయి. రాజమహేంద్రవరం పాడింటు రెండువంతుల పట్నం దాదాపు నీటిలమైంది. యిక అమలాపురం, రాజోలు, పోలవరం, నర్సాపురం, పాలకొల్లు, భద్రాచలం, కాకినాడతాలూకాలకు సంభవించిన నష్టం అపారం. లక్షలమంది ప్రజలు నిరాధారులై యేటిగట్లమీద - కాల్వలకట్టలమీద చెట్లకింద అల్లాడుతున్నారు. ఒక లక్షమంది గతి యేమైందో ఇప్పటికి తెలియకుండావుంది. ఇళ్ళన్నీ కూలిపోయినవి. పశువులు వరదల్లో కొట్టుకుపోయినవి. రైతులు, తిరిగి పంటవచ్చేవరకు దాచుకొనియుండిన ఆహారధాన్యం గోదావరి పాలైంది. గోదావరి వరదలఫలితంగా సంఘంలోని తరగతులే సమసిపోయినవి. కలవారు, లేనివారు అనే తారతమ్యమే లేకుండాపోయినది. భవిష్యత్తులో వారిస్థితి యేమన్నది గాదు సమస్య. వారందరికీ లభింపవలసిన తక్షణసహాయం ఒక్కటే. అది కొంతకాలం భోజనవసతి; కట్టుకోడానికి గుడ్డలు; తిరిగి ఒక యిల్లు అంటూ యేర్పరచుకోగలిగేవరకు ఆశ్రయం. యివే నేటిసమస్యలు.

అది ప్రభుత్వం, ప్రజలూకలసి చేయవలసివుంది. రాష్ట్రంఅంతటా వరదబాధితుల సహాయార్థం ప్రజలు, స్వచ్ఛాసంస్థలు ధనధాన్యాలు విరాళాలిచ్చుచుండుట ముదావహం. ఈసహాయం బాధితులకు వెంటనే చేరేట్లు చూడవలసియున్నది. ప్రభుత్వం కూడా చేయగలిగినంత సహాయాన్ని చేస్తున్నది. విమానాలద్వారా ఎనిమిదివేల పొట్ల ఆహార బంగీలు అందచేశారు. పునరావాసానికి లక్షలు ఖర్చుచేసి శిబిరాలు నిర్మిస్తున్నారు. అన్నసత్రాలద్వారా వేలాదిప్రజలకు భోజన సదుపాయాలు ఏర్పరిచారు. అంటురోగాలనుంచి ప్రజలను రక్షించేందుకు డాక్టర్లను, మందులను విరివిగా సప్లయిచేస్తున్నారు. ఇంజనీర్లను నియమించి 13000 అడుగుల మేర ఏర్పడిన ఏటిగండ్లను మరమ్మతు చేయిస్తున్నారు. గండ్లుపడిన, చెడిపోయినరోడ్లను తిరిగి మరమ్మతుచేస్తున్నారు.

ముఖ్యమంత్రి రాజగోపాలాచారిగారు మద్రాసునుంచి ప్రత్యేకవిమానంలో బయలుదేరి గోదావరితూర్పు, మధ్య డెల్టాలలోని అమలాపురం, రాజోలు, కొత్తపేట, రామచంద్రపురం, కాకినాడ, రాజమండ్రి తాలూకాలలో జలమయమైన ప్రాంతాలను విమానంనుండి 5 గంటలసేపు పరిశీలించారు. మధురపూడి దగ్గర విమానందిగి రాజమండ్రికర్యాం. మునిగిపోయిన రాజమండ్రి ప్రాంతాన్ని, భరతేశ్వరంకర్య పతినగండినిచూచారు. ఈ మహా విపత్తును ఎదిర్కొని నిలబడగలిగిన ప్రజల ధైర్యస్థైర్యాలను కొనియాడారు. రాజాజీ మద్రాసుకు తిరిగివచ్చినవెంటనే ఉన్నతాధికార సమావేశం జరిగింది. సర్వసాధన నిత్యం పరిశీలించారు.

జమీన్ రైతు

28—8—1953 :: శుక్రవారం
శ్రీ విజయ, శ్రావణ బహుళ పవితి

కాంగ్రెస్‌కే మీవోటు

కాళహస్తి నియోజకవర్గంలో ఎల్లుండి (30 తేది) పోలింగు జరగబోతున్నది. ఓటర్లు తమఓటు సద్వినియోగాన్ని గూర్చి ఒకనిర్ణయానికి రావలసిన చివరిక్షణం సమీపించింది.

అన్ని నియోజకవర్గాలలో జరిగే ఎన్నికలవలె యిది సామాన్యమైందికాదు. దీనికి ప్రత్యేక ప్రాముఖ్యతవుంది. నూతనంగా యేర్పడు తున్న రాష్ట్రభవిష్యత్తే యీ యెన్నికపై ఆధారపడివుంది.

రాష్ట్రోదయంకానున్న యీ చివరి ఘడియల్లో రాజకీయంగా ఒడిదుడుకులు సంభవిస్తే అది వెనుకకుపోయే అవకాశముంటుంది. ఒకవేళ రాష్ట్రం సకాలంలో ఏర్పడినా, అది త్రివేది ఆధిపత్యంక్రింద వుంటుందిగాని, ప్రజాప్రతినిధుల మాటకు అందులో ఏమాత్రం విలువ వుండదు. అలాంటప్పుడు ఏ ఆరుమాసాలు తిరుగకముందో నెత్తినవచ్చివడే ఎన్నికలతో యీ పరిస్థితుల్లో ఏపార్టీ పాల్గొని, విలువ గలుగుతుందో యోచించవలసి వుంటుంది.

ఇదిగాక కాళహస్తిలో సంజీవరెడ్డిగారు ఓడిపోతే, ఆదెబ్బ ఆ ఒక వ్యక్తికేగాదు. ఆంధ్రదేశంలో కాంగ్రెస్ యిక కోలుకోలేకుండాపోతుంది, ఆంధ్రదేశంలో కమ్యూనిస్టుపార్టీని మినహాయిస్తే, చక్కగా వ్యాప్తిచెంది సంఖ్యాబలమున్న ప్రజాస్వామికపార్టీ మరొకటి లేదు, కాంగ్రెస్‌పార్టీ అనే మూలస్తంభ మొకటుండబట్టే, కొన్ని ప్రజాస్వామ్యశక్తుల సహాయంతోనైనా ప్రభుత్వ మేర్పడుటకు అవకాశముండినది. అది లేనప్పుడు, కమ్యూనిస్టుల మార్గం సుగమమం చేసినట్లేగదా. ఈనాడు ఆంధ్రదేశంలోగూడా ఎక్కువ సంఖ్యాబలంగలం పార్టీ అదే. అది పూనుకుంటేనే ప్రజాస్వామ్య ప్రభుత్వం నిర్మించుటకు వీలౌటుందిగాని, మరే యితర పార్టీ స్వతంత్రంగా ఆ బాధ్యతను నిర్వర్తించలేదు. అందువల్ల అంత ప్రధానమైన పార్టీని కూలద్రోయ యత్నించడం, ప్రజాస్వామ్యంలో విశ్వాసమున్న వారెవరూ చేయదగనిపని.

ఇక్కడ సంజీవరెడ్డిని వ్యక్తిగా తీసుకోడం పొరబాటు. ఆంధ్రకాంగ్రెస్ భవిష్యత్తే యిచ్చట తేలవలసి వుంటుందనేది గమనించవలెను.

ఆంధ్రదేశంలో అన్నిటా వెనుకబడ్డ రాయలసీమ మండలాలు, నెల్లూరుజిల్లాల అభివృద్ధి విషయంలో నిరంతరం కృషిచేసే నాయకుడు ఎంతైనా అవసరం, వేరొకరు వారి హక్కులు కాపాడలేరా అని ప్రశ్నించవచ్చుగాని, ఆంధ్రనాయకుడుగా వుంటూ, కేంద్రంలో పలుకుబడిగలిగిన సంజీవరెడ్డిగారైతే ఎక్కువసహాయం జరుగుటకు అవకాశ మంటుందేమోనని ప్రజలు ఆశిస్తున్నారు. ఈ దృష్టినుండిగూడా యీ యెన్నిక విషయమై ఆలోచించవలసివుంటుంది.

యిక వ్యక్తిగతంగా తీసుకున్నా సంజీవరెడ్డికి, సుబ్బరామానాయుడిని యెందులోనూ పోల్చలేము. సుబ్బరామానాయుడు అనుభవంలేని, ఏ బాధ్యతాఎరుగని, రాజకీయంగా స్థిరమైన అభిప్రాయాల్లేని, విద్యార్థికుడుకాని యువకుడు. పరిపాలనానుభవంగలిగి, అటు కేంద్రంలో, యిటు రాష్ట్రంలో పలుకుబడిగలిగి, ఒక పెద్దపార్టీకి నాయకుడుగావుండి, రాష్ట్రనిర్మాణ వ్యవహారాలనుచూస్తూ, ముఖ్యమంత్రి కాదగిన అవకాశాలున్న సంజీవరెడ్డిగారిని వదలి - సుబ్బరామానాయుడికి ఓటివ్వడం యెంత వుచితంగా వుంటుందో కాళహస్తి ఓటర్లు ఆలోచించవలసివుంటుంది.

తాత్కాలిక వుద్రేకాలకు - మోసపూరితవాదాలకు లోనుగాక రాష్ట్రశ్రేయస్సును, కాళహస్తి పురోభివృద్ధిని దృష్టిలోపెట్టుకుని శ్రీ సంజీవరెడ్డిగారికి విజయము చేకూర్చవలసిందిగా ఆ ఓటర్లను కోరుతున్నాము.

— —

జిల్లాలో కలరా

ఉదయగిరితాలూకాలో తీవ్రత

తే 22-8-53 దితో అంతమైన వారంలో నెల్లూరుజిల్లాలోని గూడూరు, కోవూరు, నెల్లూరు, పొదిలి, రాపూరు, సూళ్లూరుపేట, ఉదయగిరి, వెంకటగిరి తాలూకాలలో 167 మందికి కలరా తగులగా 75 మంది చని పోయారు. ఇందులో ఉదయగిరి తాలూకాలో ఎక్కువగావున్నది. 51 మందికి తగులగా 28 మంది మరణించారు. నెల్లూరు, గూడూరు తాలూకాలలోగూడా, యితరచోటికంటే తక్కువగా, ఎక్కువగానే వున్నది.

నెల్లూరు టవున్

నెల్లూరు టవునులో దాదాపు పూర్తిగా తగ్గిపోయింది. ఈ వారములో యిద్దరికి తగిలి నాగైంది. కలరాషెడ్డులో యిప్పుడు 42 మంది వున్నారు. ఈవారంలో కలరాషెడ్డులో 45 మందిని చేర్చగా 5 మంది మాత్రమే చనిపోయారు.

వెంటనే తగిన చికిత్సచేసేంటే ఎక్కువమంది కోలుకొనుట కవకాశముంటున్నదని నెల్లూరులో చేర్చబడేరోగులు రుజువుచేస్తున్నవి. ఎక్కువగావున్న తాలూకా కేంద్రాలలో కూడా తగిన సిబ్బందితో కలరా నివారణకు పూనుకుంటే చనిపోయేవారి సంఖ్య పూర్తిగా తగ్గిపోగలదు. జిల్లా ఆరోగ్యశాఖ తగిన ఏర్పాట్లుచేయాలని కోరుతున్నాము

ఇల్లు విక్రయం: నెల్లూరు ట్రంకురోడ్డు నె 17/69 రు మిద్దె, కాలిస్థలము సుమారు 40 అంకణములు అమ్మబడును. వివరములకు: అద్యాకంవారి వీధి 18/167 నెంబరు ఇంట్లో విచారించవలె

స్త్రీలకు వస్త్రభూషణమే
ఆనంద దాయకము

అట్టి వాంఛను నెరవేర్చగలిగిన అందచందాల వస్త్రాలు.
సరికొత్తవి, పలువిధాలవి, యిప్పుడే వచ్చినవి.

బెనారసు - బెంగుళూరు - సేలం - కంచి - మధుర - కోయంబత్తూరు - వెంకటగిరి - అలగానిపాడు మొదలగు కేంద్రాలలో ఉత్పత్తి అయిన మేలురకం సరకులకు — సిల్కులకు, ధోవతులకు — సమస్తవిధవస్త్రాలకు.

గ్రీన్ ప్యాలెస్
ట్రంకురోడ్డు — నెల్లూరు

పెళ్లికట్నం రు 126

శ్రీ మక్కెన కొండయ్య కృష్ణప్రసాద్ గారి తనయ సౌభాగ్యవతి పద్మకుమారికి, కుమ్మలతిలుర్పూరు శ్రీ పెమ్మసాని గిరయ్య నాయుడు గారి పుత్రుడు చిరంజీవి వెంకట నరసింహ ప్రసాదకు 26-8-1953 తేది నెల్లూరులో జరిగిన వివాహ సందర్భంలో చేరి అక్షింతలు వేసినవారు,

* * *

విడవలూరు శ్రీ శెజవాద వెంకటసుబ్బారెడ్డిగారి కుమారుడు శ్రీ వెంకటకృష్ణారెడ్డికి, రామరమునుగు, సౌభాగ్యవతి కోడెల్లపూడి హైమవతి గార్లకు 27 తేది నెల్లూరులో జరిగిన వివాహసమయమున వధువునిచ్చినవారు రూ. 10/- లు.

జమీన్‌రైతుకు విరాళమిచ్చి పాయ పడినందుకు కృతజ్ఞులము. వధూవరుల కు భగవంతుడు మంగళాశీర్వాదము లొసగుగాక!

—నెల్లూరు వెంకటాద్రిమానాయుడు,
మేనేజింగ్ ఎడిటరు.

నెల్లూరు నలుచెఱగుల్లో

— విమర్శకుడు —

వైదేహీ సంగీతం

శ్రీ మక్కెన బాలదుర్గ కృష్ణ శర్మ సాద్ కుమార్తె వివాహ సందర్భంలో 27 తేది సాయంత్రం శ్రీమతి వైదేహీ సంగీతకచ్చేరి జరిగింది. కీర్తనలు, శ్లోకాలు, అష్టపదులు, జావళీలు, సినిమాపాటలు, హిందూస్థానీగవాయి చక్కగా, మాధుర్యంగా, రసవత్తరంగా, శ్రావ్యంగా పాడింది శ్రోతల వానందాబ్ధిలో ఓలలాడించింది. శారీర సంపత్తి, సంగీతజ్ఞానము రెండూ సమకూరించి దేవుడిచ్చినది. రాగాలాపన చాలా ప్రశంసనీయంగా వుండినది. సినిమా పాటలు యింత మాధుర్యంగా యిదివరకు మనం వినలేదేమో! హిందూస్థానీ గవాయికూడ రుచిరంగా వుంటినది. రామానాయుడు అమ్మాయి సంగీతాధిక్యాన్ని గుర్తించి మెచ్చుకుంటూ తన పుత్రిక విద్య పెంపున సింహపురి తల్లి బాలునాయుడు గారివంటి రసజ్ఞుల ద్వారా గుర్తించినందుకు హర్షించిరి. నవ్యాంధ్రరాష్ట్రావతరణ సందర్భంలో మన వారిని తరఫీదు చేసికొని ప్రోత్సహించడం అవసరమని చెప్పిరి. ఈమె శాస్త్రీయ గీతము సినిమా దర్శకులు వైశిష్ట్య సంగీతమునకుపయోగించుట అవసరమని చెప్పి అమ్మాయిని దీవిస్తూ బాలునాయుడు గారి సత్కారాన్ని అభినందించిరి.

ఆంధ్రులు - మన మండలీయులు - శ్రీ సుబ్బులక్ష్మి, రంగనాయకమ్మ, వైదేహీ గారలను పుణ్యకార్యములందు ప్రోత్సహించుటవసరము వైదేహీ వారిద్వారా కాలక్షేపాన్ని కూడ సాధనచేస్తే బాగుంటుందని మా సలహా.

చిరంజీవ! చిరంజీవ!

సుఖీభవ! సుఖీభవ!

రైల్వే మేజస్ట్రేటు

గౌరవనీయ మొదటి తరగతి రైల్వే మేజస్ట్రేటును ప్రభుత్వం నియమిస్తుందట. ఈ పదవికి మా కొటారి ఆదిశేషయ్య, అంజనేయులురెడ్డి గారలు దరఖాస్తు పెట్టారట. పదవీకాంక్షితులకు ఆత్మపరీక్ష చేసికునే అవకాశంకూడా వుండదు కాబోలు. దీనిని సాధారణంగా ఫస్టుక్లాసు మేజస్ట్రేటు అనుభవం కలిగినవారికే యివ్వవచ్చు మన టౌనులో జె. గణపతి నాయుడు, అష్టకాల కృష్ణయ్య, విస్సా రాజగోపాలరావు గారలు దీనికి అర్హులు. ఉద్యోగం చేయకపోయినా విస్సా రాజగోపాలరావు అనరరీ ఫస్టుక్లాసు మేజస్ట్రేటుగా కొంతకాలం అనుభవం సంపాదించియున్నారు. ఈ ముగ్గురిలో యొకరికిచ్చినా ఉచితంగా నేయుంటుంది.

జగదేవిపేట ఖూనీకేసు

జగదేవిపేటలో బెల్లంకొండ పెద అంకయ్యను 20-5-53 తేది బెల్లంకొండ చంద్రయ్యతో బెల్లంకొండ బాపయ్య అనే సోదరులు సాయంత్రము హత్యచేసినట్లు నేరం మోపబడి సెషన్సు కోర్టులో యీ నెల 25, 26 తేదులు విచారణ జరిగి 27 తేది తీర్పుచెప్తూ (1) బెల్లంకొండ చంద్రయ్యకు 326 సెక్షన్ క్రింద 5 సంవత్సరములున్ను, బాపయ్యకు 324 సెక్షన్ క్రింద 1 సంవత్సరమున్ను కఠినశిక్షలు విధింపబడెను. ఈ హత్యకు కారణం పెదఅంకయ్య కొడుకు కోళ్ళను వుంచుకున్నాడనే కారణంతో యేర్పడ్డ తగువులో హత్యజరిగింది. ఆ సెషన్సు కూడ ముద్దాయిలు బుద్ధిపూర్వకంగా చంపలేదని సందర్భవశాత్తు జరిగిన హత్యయని అభిప్రాయపడ్డారు.

రెండవ ఖూనీ

ఈ కేసు బహిష్కారంగా మొన్న 16 తేది రాత్రి యాదవుల్లో తగవులుగలిగి పీలము రాగయ్య తమ్ముని కొడుకును పీలం రాధా కృష్ణయ్య అను అతను పొడిచిచంపినట్లు నేరారోపణ. చచ్చినవాడు యేపార్టీకి చెందినవాడు కాడట. ఈమధ్య గ్రామపార్టీల కారణంగా రాజీలంతా విచ్ఛిన్నాలు పరతగా చేయబడినవి. ఈ నూతన ఆయుధాలకు యిదే మొదటి బలి. ముద్దాయిలు పరారయినట్లు తెలుస్తున్నది.

కొత్తూరు బిచువాలు

జగదేవిపేట ప్రక్కనుండే కొత్తూరులో కూడ మారీముద్దాయిలు శేషయ్య రమణయ్య, శేషయ్య వరనుకన్న గారలవద్ద కూడ బిచువాలు, బరిసెల ప్రదర్శనాలు జరుగుతున్నట్టు మానవులు రిపోర్టుకూడ చేశారట. ఇదివరకు ముద్దాయిల ప్రక్క భగవంతుడు చూపుతుంటిన కనికరమే దౌర్జన్యాలకు దోహదమైంది. ఇటీవల భగవంతుని పుద్దేశంకూడ మారుతున్నట్టున్నది.

పట్నం ఓంకారస్వామి వ్యవహారం

బాకీదార్ల సంతకాలు 2 వందలదాకా అయినవి. ఇంకా 50 మాత్రం కావలసివున్నవి. ఇవి త్వరలోనే పూర్తికావచ్చును. అవి పూర్తి అయినగాని యేకేసు చేయుటకు వీలుండదు.

మొన్న 12-8-53 తేది పుదతావారి పాళెంలో వుండిన ముద్దేలం దగయిరాలను పంచాయితీల తరఫున బొడ్ల లక్ష్మీనరసారెడ్డి గారు అప్పుడిలోనే యేలందార్వారా విక్రయించిరి. సుమారు రు 3450 లు జమ రాబడినవి. అనుకున్న దానికంటే యెక్కువకే అమ్మినవి. ఈదబ్బులోనుండి గనికట్టవున్న ఉద్యోగులజీతాలు, బాకీవున్న ఎలక్ట్రిసిటీ బిల్లులు చెల్లిచారట.

లైబ్రరీ అధారిటీ

నామినేషను యింతవరకు రాలేదు పి. వి. సుబ్బారెడ్డి, బంగల్లు కోదండరామిరెడ్డిగార్ల మధ్య పోటీ వుంటుందని వింటున్నాము. గోపాలరెడ్డిగారు పిరుథయిలను పిలిపించి సమరసంగా పరిష్కరించి పోటీలేకుండా చేయడం బాగుంటుంది. ఈమూలాల తత్వాలు ప్రబలడం యెంత ఉపద్రవానికొచ్చిందో కాళీహస్తి ఎన్నికల సంబంధంలో తెలిసిందే. మన జిల్లావరకైనా యీ మహాతత్వం పెరగకుండా చూడడం అవసరము.

గూడూరు కోర్టు

గూడూరు మూనసబుగా యిదివరకు అనుకున్నట్లు గుప్తగారికిబదులు నారాయణస్వామి రావుగారి నియామకం వుంటుందని తెలుస్తున్నది. 1 తేది ప్రారంభంగా కోర్టు గూడూరుకు మారుతుందట. నెల్లూరు తాలూకాలోని తోటపూరు, పంటపాళెం, పూడిపర్తి, పొట్టెపాదం, నిడుగుంటపాళెం, తూడగాలి, యిడిమేపల్లి, కనుమూరు, కసుమూరు, చవటపాళెం, వెంకటాచలం, తిక్కవరప్పాడు, సర్వేపల్లి మున్నగు గ్రామాలు గూడూరుకోర్టుకు చేర్చినట్టు తెలుస్తున్నది. ఇది చాలా అనాలోచితం. ఈ గ్రామాలన్నీ నెల్లూరుకు సంబంధించినవేగాని గూడూరుకు సంబంధించినవిగావు ముదివర్తి, మనుబోలు, పిడూరు, పెంకవపాళెం, కట్టుబడిపల్లె, యీదగాలి, బండేపల్లి, జట్లకొండూరు యీ మున్నగు గ్రామాలు గూడూరుకు సమీపంగావుంటవి. వాటినిమాత్రమే చేర్చకలేగాని గూడూరుకు యేలాటి సంబంధం లేని గ్రామాలను గూడూరులో చేర్చడం యేమాత్రం తగనిపని. ఇంకమనుగూర్చి తగిన ఆందోళనజరిపి యీనిర్ణయం మార్పించడం అత్యంత అవసరం.

దొంగనాణ్యాల కేసు

ప్రొద్దుటూరు పోలీసు కోర్కమైన మూల పేట సబిన్స్పెక్టరు 13-4-53 నాయుడూరు సుబ్రహ్మణ్యం యిల్లు సోదాచేయగా 47 సంవత్సరపు పులిబొమ్మగల రూపాయ నాణెములు, వాటిని తయారుచేయు దిమ్మెలు పరికరాలు పట్టుబడినవి. అందుపై పీనలుకోడు 235 సెక్షన్ క్రింద నేరముమోపబడెను. ముద్దాయి తన యింటికి యెంతోమంది వస్తూ పోతుంటారనియు, యెవరైనా పెట్టిపోయి వుండవచ్చుననియు ముద్దాయి తరఫున వాదింపబడెను. జిల్లాకు అసిస్టెంటు సెషన్సు జడ్జి శ్రీ మోహనరావుగారు యీ కేసును విచారించి యీ నెల 25 తేది తీర్పుచెప్తూ యీ దొంగ నాణెములు, పరికరములు పరికరాలు ముద్దాయికి తెలిసి తన స్వాధీనంలో వుంచుకున్నాడని సాక్ష్యము బలాపుగాలేదని తీర్పుచెప్తూ కేసును కొట్టివేసిరి. ముద్దాయిల తరఫున మునగాల విశ్వనాథరావు అండ్ సన్స్ వారు వాదించిరి.

వ్యభిచార కేసులు

నెల్లూరు రెండవ అడిషనల్ ఫస్టుక్లాసు మేజస్ట్రేటు శ్రీ టి. జయశంకర గారు పోలీసు పెట్టిన రెండు ప్రాశ్యు కేసులను కొట్టివేసిరి. ఇందులో అధ్యక్షుణావారివీధి గుండాల లక్ష్మమ్మ తన యింటిని వ్యభిచార గృహంగా జరుపుతున్నదని పెట్టబడిన కేసు విచారించి నమ్మదగింది కాదని చార్జి పెట్టకుండానే కొట్టివేసిరి.

రెండవ కేసు అమరావతి లీలమ్మ, చిట్టిగుంట వెంకమ్మ అనువారలు అహమ్మద్ బాషా అనే వ్యక్తి, సినిమాకు పోదుంటే అతనిని చొక్కాబట్టి, చేయిబట్టి వ్యభిచారానికి రమ్మని పిల్చిరి కొట్టుదంలో గుంజిరారనే కేసుకూడ విచారించి కొట్టివేసిరి.

ఈ రెండు కేసుల్లో కానిస్టేబుల్ ఇన్స్పెక్టరు టి. పిచ్చయ్యయున్ను, యితరులున్ను సాక్షులుగావున్నారు. ఈ రెండు కేసుల్లో ముద్దాయిలతరఫున మునగాల లక్ష్మణరావు వాదించిరి.

గజదొంగ

ఈమధ్య జనరల్ లాడ్జిలో వి. యస్. యస్. ప్రసాద్ అద్దెకుతను రాబడిన రు 200 ల విలువగల గ్రాం మనీయార్డరును పోస్టుమెన్ టి. వెంకయ్యను మోసగించి తీసికొని పరారయిన వ్యక్తి నందిగామ (కృష్ణాజిల్లా) సబిన్స్పెక్టరుచే అనుమానంపై అరెస్టు చేయబడియుండగా నవాబుపేట స్టేషను సబిన్స్పెక్టరు యిక్కడనుండి గుర్తింపు సాక్షులను తీసుకపోయి గుర్తించి 4-8-53 తేదిన అతనిని అక్కడనుండి నెల్లూరు తీసుకవచ్చి నెల్లూరు ఫస్టుక్లాసు మేజస్ట్రేటు కోర్టులో 24-8-53 తేదిన చార్జిషీటు దాఖలుచేసిరి.

ఈ వ్యక్తి వి. యస్. యస్. ప్రసాద్ అనే విద్యార్థి యిక్కడ చదువుతుండగా అతని వివరాలు తెలిసికొని అతని బంధువర్గానికి రెండు టెలిగ్రాంలిచ్చి డబ్బు యిక్కడపోయి పట్టున్ను, తక్షణం పంపమని ఒకదానిలో జనరల్ లాడ్జి 7 నంబరు రూము అడ్రసు యిచ్చినాడట. ఆ మనీయార్డరు రాగా తాను తీసికున్నాడు. రెండవ మనియార్డరుకు తనకు ఎక్కడకు పంపవలసింది తెలుపనందున రూము అడ్రసుకు రాగా - అసలు ప్రసాదే తీసికున్నాడట. టెలిగ్రాం మనియార్డరు యెందుకొచ్చిందా అని ఆలోచిస్తుండగా ప్రసాదు భార్య డబ్బు ఎక్కడపోగొట్టుకున్నావు? ఏమిటి విషయము అని జాబుకూడ వ్రాసిందని, దానితో అనుమానమేర్పడి పోస్టల్ వారిని అడుగగా వారు యీ మోసాన్ని నవాబుపేట పోలీసుకు తెలిపారని, దానిమీద యీ మోసం బయటబడి ముద్దాయిని అరెస్టుచేశారని తెలుస్తున్నది.

ఈ దొంగ పాత కేడీయని, పరారిలో వున్నాడని, 1949 గజెట్టులో యితని ఫోటో కూడా ప్రకటింపబడియున్నదని, యితను యిదివరకు గుంటూరు విద్యాశాఖలో గుమాస్తాగావుండి హెడ్మాస్టరు ఫోర్జరీ సంతకంతో 9 వేల రూపాయల (మొత్తం సరిగా తెలియదు) అపహరించి పరారయినాడని తెలుస్తున్నది.

కాలేజి యూనియను

వి. ఆర్. కాలేజి విద్యార్థి యూనియను ఎన్నిక 26 తేది జరిగింది. అధ్యక్ష స్థానానికి 7 ఓట్లతో నాన్ ఫెడరేషను విద్యార్థి ఓడిపోయాడు. ఖాదర్ మొహిద్దీన్ గారు ఎన్నికయ్యారు. ఉపాధ్యక్షతకూడా అధ్యక్షుని వర్గానికే లభించింది. కార్యదర్శిగా యం. వి. రమణయ్య, సహాయ కార్యదర్శిగా యస్. వి. రమణయ్యగారలు యెన్నుకోబడ్డారు, వీరిద్దరు కమ్యూనిస్టు వ్యతిరేక వర్గానికి చెందినవారు.

మధ్యలో స్వతంత్ర అభ్యర్థుల పోటీలేకుంటే అన్ని స్థానాలు నాన్ఫెడరేషన్ అభ్యర్థులకే లభించేవి.

ఆకర్షణీయమైన ముఖారవిందమునకు

వస్త్రములే భూషణములు!

*

వాటికి

రాయవరపు శంకరయ్య & సన్సు

ట్రంకురోడ్డు — నెల్లూరు.

జమీన్‌దారీ రద్దు చట్టం

కౌలుదారుల చట్టంతో కలిపి
హైకోర్టు అడ్వకేట్ : శ్రీ ఆర్. వెంకట
సుబ్బారావుగారి వ్యాఖ్యానంతోటి
వెల: రు 1-0-0. పోస్టేజికేరు
జమీన్ రైతు — నెల్లూరు.

బాపట్ల సబ్ కోర్టులో

బందరు Sub-Court File

O. S. 116 of 25. E. P. 92 of 52

నవాబ్ అహమ్మదల్లీఖాన్ సాహెబ్ వగైరాలు — వాదులు.
వంగులూరి సీతారామయ్య — ప్రతివాది.

గుంటూరు జి॥ బాపట్ల సబ్ జి॥ లో చేరిన చెరువు గ్రామంలో 66-వ ప్రతివాది వంగులూరి సీతారామయ్యగారలాకు జప్తులు వేలం కాబడు నీవ ఆస్తివివరః:. (1) డి॥ నె 405/3 రు 6-5-0 శిస్తు గల యం 0-60 ట్లు మాగాణి (2) డి॥ నె 405/4 రు 6-5-0 శిస్తుగల యం 0-60 ట్లు మాగాణి (3) డి॥ నె 406/2 రు 5-7-0 లు శిస్తుగల యం 0-52 ట్లు మాగాణి

—వేలంవాయిదా 7-9-1953 తేది.

—కర్లపూడి వెంకటేశ్వర్లుచౌదరి,
వాదులడ్వకేట్.

నెల్లూరు సబు కోర్టులో

O. S. No. 119 of 1953.

పొన్నలూరు రమణారెడ్డి — వాది.
సయ్యద్ నిజాం మొహిద్దీన్ సాహెబ్ - ప్రతివాది

ఇందువల్ల యావన్మందికి తెలియజేయడమేమనగా:- యీ కేసులో వాది పేర ప్రతివాది వ్రాయించియిచ్చియుండే అగ్రిమెంటుకాలాకు బాకీపైకం క్రమముగా రాబట్టుకొనుటకు పై కేసు దావా చేసియున్నారు గాన ఇందునుగురించి ఎవరికైనా ఆక్షేపణలు వున్నయెడల 16-9-53 తేది పగలు 10 గం॥కు పై కోర్టుకు హాజరయి తెలుపుకొనవలసినది.

—ఆర్. దశరథరామిరెడ్డి - వాదిఅడ్వకేట్

బాపట్ల సబు కోర్టులో

S. C. 130 of 1949. E. P. 89 of 1952.

పద్మాల అంకమ్మ దేవస్థానం మేనేజింగ్ ట్రస్టీ
ఓగంటి లక్ష్మీనారాయణ — వాది.
ఇంకొల్లు రత్తయ్యవగైరా — ప్రతివాదులు.

గుంటూరు జి॥ చీరాల సబ్ జి॥ లో చేరిన ఇంకొల్లు గ్రామంలో 1 to 6 ప్రతివాదులు వారలాకు వేలం కాబడునీన స్థిరాస్తివివరం:-

ఇల్లు, స్థలముకు హద్దులు:- [తూ] ఇంకొల్లు లక్ష్మీనారాయణయిల్లు, ఖాళీస్థలంహద్దు [ద] రావి పేరయ్యవగైరాల స్థలంహద్దు [ప] రావి అమరయ్య స్థలంహద్దు [ఉ] పర్చూరుబాట హద్దు, యీ నాలుగు హద్దులలోని షుమారు 120 చ॥ గజముల స్థలమున్ను యిందులో కట్టియున్న 2 దూలముల ఎదురుబదురు పెంకుటియిల్లు దీనికి [ఉ-తూ] గల పెంకుటి పంచలు, ఖాళీ స్థలం, తలుపులు, ద్వారబంధములున్నూ.

సర్కారువారి పాట రు 1500/- వేలం 7-9-53 తేది.

—జి. చక్రపాణిరావుగారు,
డిక్రీహోల్డరు అడ్వకేట్.



గులించర్ల ఫిర్యాదు

ఏదో ఒక కార్యంకోసం, మరొక పేరు చెప్పి. ప్రజలకు తెలియని యింగ్లీషు ఆ క్షీ లో సంతకాలు పెట్టిస్తూ అయామకుల్ని మోసం చేస్తున్నారని ఒకరు వ్రాస్తున్నారు. అలా మోసగింపబడ్డవారు అధికార్లకు తెల్పడమే దీనికి విరుగుడుగావుంటుంది

* * *

కలిచేడు కలరా

22 తేదివరకు 15 మందికి తగులగా పది మంది మరణించారు. అయిదుమందిమాత్రం కోలుకున్నారు. కొత్త తాకిడి ఏమీలేదు. ఈ విషయంలో డాక్టరు రాఘవన్ గారి కృషి అభినందనీయం. —కందమూరు కాశయ్య

* * *

అరవపాలెం వుత్సవం

బోర్డు పాఠశాలలో 15 తేది స్వాతంత్ర్యోత్సవం శ్రీ కె. యల్. నరసింహంగారి అధ్యక్షతన జరిగింది. నాయుడుపేట హైస్కూలు హెడ్మాస్టరు శ్రీ యం. వి. రమణయ్య. ఆరూరు డాక్టరు వరదరాజులు ప్రభృతులు వుపన్యసించారు బాలబాలికలచే నాటక ప్రదర్శనంకూడా వుండెను. సూర్యప్రకాశరావుగారు వందనసమర్పణం గావించారు.

—కొట్టేసిన సంతకం.

* * *

పైటమంజులూరు

ఒంగోలుతాలూకా పైటమంజులూరులో భట్టరాజ సంఘస్థాపనసభ 24 తేది ధేవత కొండ ధర్మరాజాగారి అధ్యక్షతన జరిగింది. అధ్యక్షులు, చక్రవరం సుబ్బరాజు, చాత్రవరం అనంతరాజుగారలు సంఘ ఆవశ్యకతనుగూర్చి వుపన్యసించారు. ఖరికొండ అప్పరాజుగారు అధ్యక్షులుగా, కొన్నలగడ్డ పద్మరాజుగారలు కార్యదర్శిగా సంఘ మేర్పడింది. —ఓ. వి.

* * *

ఉదయగిరి కలరా:

తాలూకాలో మర్రిపాడు, పెరమనంపాడు, భీమవారం, నందిపాడు, రామానాయుడుపల్లె గ్రామాలలో కలరా తీవ్రంగావుంది. ఇప్పటికి 26 మంది మరణించారు. హెల్తుశాఖ శ్రద్ధగా పనిచేస్తున్నది —గంగు వెంకటాద్రినాయుడు

* * *

కాపుగల్లు

నందిగామ తాలూకా కాపుగల్లులో మార్తమరపు విశ్వనాథం, వేమూల వెంకటేశ్వర రావుగారి అధ్వర్యాన స్వాతంత్ర్యదినోత్సవం జరిగింది. జాతీయ నాయకుల చిత్రపటాల వూరేగింపు, అనంతరామయ్యచౌదరి గారిచే జండా ప్రతిష్ఠాపన వగైరా కార్యక్రమమంతా జరిగింది. —ఓ. వి

నెల్లూరులో నాటకపోటీలు

(9 వ పేజి తరువు)

రాణించి బహుమానానికి పాత్రమైంది. వీరిని నెల్లూరుకు మరొకమారు ఆహ్వానించి సన్మానించడం ఎంతైనా తగివుంటుంది. కళాభిజ్ఞులు ప్రయత్నింతురుగాక.

ఆవేదన

ఈనాటి నాల్గవ అంకం నెల్లూరు ఏ. రాధాకృష్ణ అండ్ పార్టీవారి ఆవేదన అను నాటిక. ఇది రోగార్తుడగు తండ్రి ఆశ్రద్ధలాపెడి కొడుకు పట్ల తపించుచున్న సన్నివేశము. ఏ కారణం చేతనైతేనేమి నాటిక రుచించలేదు. శిక్షితుడైన సుబ్బన్న పాత్రధారి సంగీతము శ్రావ్యంగా వినిపించింది. అంతమాత్రమే.

వాస్తవము

ఇది తండి కార్యక్రమము. ఇది ప్రథమ వాస్తవమంత రాణించలేకపోయినా సుబ్బన్న పాత్రధారి మాత్రం రాణించాడు. దీనిలో చీకటిరంగాన్ని దీపాలార్పని గాఢాంధకారంలో ప్రదర్శించారు. ఇందు నటులు, ప్రేక్షకులు సాక్షాత్కారులు. అందరూ అంధకార బంధురంలో మునిగిపోయినారు. ఇది చాలా తెలివితక్కువ అభిప్రాయం. రాత్రి రంగాన్ని సినిమాల్లో ఏవిధంగా ప్రదర్శిస్తారో గమనించలేక పోవడం విచారకరం.

* * *

నటులలో ముఖ్యముగా ప్రోత్సహించవలసినవారు పెద్దన్నాయి, సుందరరామయ్య, రాళ్లపల్లి నరసింహం, ఖాదర్‌గారలు. ఇక వెంకటగిరి వార్లలో తీసివేయవలసిన విగ్రహమేలేదు. వెంకటగిరివారి రంగస్థల అలంకరణ, ఏర్పాట్లు బహుచక్కగా వుండినవి. "టెన్‌మెంటు"లోని రంగస్థల దృశ్యాలు మూడా చక్కని వంధాలో ఏర్పరచారు.

* * *

ఈ అన్ని దృశ్యాలను సమీక్షిస్తే పిటిలో ఆవేదన, అశాంతి ఎక్కువగా కన్పిస్తుందేగాని ఆనందం కన్పించదు. అందువల్లనే హాస్యరసము సన్నగిల్లినది. ఈ పరిషత్తు నిర్వాహకులైన అధ్యక్ష హాస్యులగు శ్రీ మాల్యాద్రి వారి ప్రధానోద్దేశ్యం ఆనందము, అశాంతిని రచ్చగొట్టడమే. గనుక హాస్యరసం పొయ్యకున్న ఎడల భావి తరాల తమనే కారణంతోనే ప్రేక్షకుల ఆనందాన్ని అప్రతిహతంగా తమ ముఖ్యోద్దేశ్యాన్ని సాధించుకున్నారు.

పాత సమాజాలే యిందులో పాల్గొనడం, అంతా పరిచయస్థులే ప్రదర్శించడం, అందులో పుష్కలంగా ఎక్కువ పోరక తిరుగోడం గమనించదగిన విషయాలు.

* * *

కారణమేదైనా ఈ నాటకకళా పరిషత్తును చక్కగా నిర్వహించి, నాటకకళను ప్రోత్సహించి, నటులకు ధైర్యాన్ని కల్పించి విజయవంతం చేసినందుకు అభినందిస్తున్నాము.

—మా విలేఖరుడు.

పాత్రుడుగారి బాల సంజీవిని (Regd.

పిల్లల లివర్ & ప్లీహ వ్యాధులను నివారించును.

డాక్టరు పిళ్ళా పాపయ్యపాత్రుడు అండ్ బ్రదర్స్

19, దక్షిణమాడవీధి - మైలాపూరు - మదరాసు 4 ఫోన్ నెం 85254 రు.

బ్రాంచి:- 7, పారంగపాణికోవిల వీధి — కుంభకోణము.

☞ అన్ని మందుల షాపులలోను దొరుకును

స్త్రీల సేవింగ్సు ఉద్యమం

ఆంధ్రరాష్ట్ర సలహాసంఘ నియామకం

శ్రీమతి భారతీదేవి రంగాగారి ప్రకటన.

భారత ప్రభుత్వ స్త్రీల సేవింగ్సు కేంద్ర సలహాసంఘ సభ్యురాలు, ఆంధ్ర శాఖాధ్యక్షురాలు శ్రీమతి భారతీదేవి రంగాగారు యీ క్రింది ప్రకటనచేస్తున్నారు.

దేశాభ్యుదయాన్ని సాధించుటకుగాను పంచవర్ష ప్రణాళికకు అనుబంధంగా స్త్రీల సేవింగ్సు వుద్యమం ప్రారంభించబడినది. ఆంధ్రరాష్ట్రములో మహిళలు ఈ ఉద్యమంలో పాల్గొని ప్రయోజనాలు పొందుటకు తగిన ప్రచారము, ప్రోత్సాహము కల్గించుటకొరకై ఈ క్రింది సభ్యులతో ఆంధ్రరాష్ట్ర స్త్రీల సేవింగ్సు సలహాసంఘం ఏర్పాటుచేయబడ్డది.

(1) శ్రీమతి కడప రామసుబ్బమ్మ (2) శ్రీమతి పొణకా కనకమ్మ (3) కోటంరాజు లక్ష్మీకాంతమ్మ (4) బత్తుల కామాక్షమ్మ (5) ఈమని గంటి రత్నమాంబ (6) మునిపల్లె భ్రమరాంబ (7) మాల్యాద్రి చుక్కమ్మ (8) కొండా పార్వతి (9) కొత్త లక్ష్మీరఘురామయ్య (10) మంత్రి కమలమ్మ (11) వి. బంగారమ్మ (12) దిగుమర్తి జానకీబాయమ్మ (13) పుట్టపర్తి లక్ష్మీకాంతమ్మ (14) బి. మనోరమ.

కుమారి బి. మనోరమ సలహాసంఘ కార్యదర్శిగా పనిచేస్తారు. మిగతా జిల్లాల ప్రాతినిధ్యంకొరకై మరి ఐదుగురు త్వరలోనే నియమించబడుదురు.

వీరుగాక అఖిలభారత మహిళాసంఘం ఆంధ్రశాఖాధ్యక్షురాలు లేక కార్యదర్శి, కస్తూరిబాస్మారక సంఘ ప్రతినిధి, గరల్ గైడ్సు ప్రతినిధి, గుంటూరు, తిరుపతి, ఏలూరు మహిళా కళాశాలల ప్రతినిధులు, కార్పొరేషను వారిచే ప్రత్యేక సంస్థల ప్రతినిధులుగా సలహాసంఘంలో వుంటారు. —మా వి.

నెల్లూరు బజారు

మొలగొలుకులు	పుట్టి 1.కి	380-0-0
జి. బి. 24	,,	380-0-0
తెల్లకేసర్లు	,,	335-0-0
యర్రకేసర్లు	,,	330-0-0
పుల్లర్లు	,,	325-0-0
రాగులు	,,	400-0-0
జొన్నలు	,,	500-0-0
బియ్యం మొదటిరకం 70 శేర్లబస్తా		48-0-0
,, 2-వ రకం	,,	47-0-0
,, 3 వ రకం	,,	46-12-0
నూనెలు	,,	40-0-0
నువ్వులు	తూము 1.కి	40-0-0
ఉలవలు	,,	25-8-0
పిల్లిపెసలు	,,	24-0-0
పచ్చపెసలు	,,	28-0-0
నల్లపెసలు	,,	30-8-0
మినుములు	,,	40-0 0
కందులు	,,	24-0 0
ఎండుమిర్చి	మ. 1-కి	32-0-0
వంటాముదం	వీశ, 1.కి	1-4 0
,, 2.వ రకం	,,	1-3-0
,, 3-వ రకం	,,	1-0-0
బెల్లం 1.వ రకం	వీ. 1.కి	1-4-0
,, 2.వ రకం	వీశ 1-కి	1-0-0
,, 3.వ రకం	,,	0-14-0
చింతపండు	వీశ. 1-కి	3-4-0

పెళ్ళిళ్ళ పురాణం

చిత్రగుప్తుడు

కేతాల దశరథ రామిరెడ్డి, పెదసుబ్బరామిరెడ్డి గార్లు జరిగించిన పెరటుబుర్ పలావు లక్షపాటి పెండ్లిలో తిరగా ప్రశంసితమయింది. దాన్ని మించి చేస్తే బాగుంటుందని రెండు కొన్నుల మెరుపులైనా తినలేని మన నాగరిక సంఘాలమధ్య రెడ్లకు తమ తమ ఐశ్వర్యాన్ని ప్రదర్శించుకున్న దటుగూడా. ఖర్చుకూడ తగ్గుతుందని, ఆచారంగూడా మారుతుందని కొందరు పెద్దలనుకున్నారు.

వివాహానికి ముఖ్య బంధువులనుమాత్రం ఆహ్వానించి వారి వారి స్వగ్రామాల్లోనే శాస్త్రోక్తంగా వివాహాలు చేసికొని, రిసెప్షన్ అనే కార్యక్రమం మాత్రం పెల్లూరులో నిర్ణయించి చందన తాంబూల నీరుమజ్జిగలతో సత్కరిస్తే సౌఖ్యంగా, క్రొత్తవిధంగా, ఖర్చుతక్కువగా, అందరూ చేయడానికి అనుకూలంగా వుంటుందని కొందరి సలహా.

• • •

లక్షపాటి పెండ్లిలో, తర్వాత పర్యవసాన మేమయినా చెప్పిన మాటను చక్కగా వింటాడనే ఆశ వున్నందునవే - అమ్మాయి చదువుతున్న శ్రీ కస్తూరిదేవి విద్యాలయానికి రు 116 లు యిచ్చుటనిన్ని, యీ జిల్లాలో వున్న ప్రజా సంస్థలకన్నిటికీ యేదయినా యథోచిత విరాళా లిచ్చి తక్కిన వారికి మార్గదర్శకులు కమ్మని చెప్పగా కృష్ణయ్య సుముఖంగా విన్నందుకు సంతోషం తిరగా సాదర్శంది యేదైనా వుంటే సత్ఫలితాన్ని నిశేదిస్తాను.

• • •

ఈమధ్య చక్కరాలబ్రదర్సు యింటి పెండ్లిలో వసూలులో వృద్ధాప్యం, గానకళలో నవయువ్వనం పొందిన సంజీవరావుగారి మురళీ మధురస్వనంలో పెళ్లికూతురు తీగాశలస్వనంగూడా జోళవించినందుకు శ్రోతలందరు మెచ్చుకున్నారు.

• • •

పెదూరు కరణం పాత దశరథరామయ్య తమ్ముడి పెండ్లిలో మిట్టదొడ్డి సత్యవతీదేవి ముద్దుగాపాడి మన గానకళావిభవ సుబ్బులక్ష్మి చెల్లెలనిపించుకున్నదనే విషయం మరువరాం.

• • •

ఈ సందర్భంలోనే మన వైణికప్రవృత్తి మధుర గానకళనుకూడ విని ఆనందిస్తే బాగుంటుందని వివాహాలు చేసేవారికి సలహా యివ్వడం తప్పుగాదు.

• • •

మా శివంతి భక్తవత్సలంగారి విక్రముల మోహజాల సుబ్బారెడ్డిపాళెం వాస్తవ్యులు, వేణుగోపాలరెడ్డిగారి మేనల్లుండ్ల పెళ్లి, గవర్నరు పట్టాభి, ప్రధాని రాజాజీ, తమిళనాడు నియంత కామరాజు, మున్నగు పెద్దల ఆశీర్వాదాలతో, తీవదయారుణాయుడి పద్యాశీస్సులతో, బూదూరు రామానుజలరెడ్డికవి కవయిత్రి పద్యాశీస్సుకుసుమాలాలంకరణతో వైభవోపేతముగ తిరువత్తూరులో జరిగింది.

• • •

50 వేలకట్నంతో అల్లూరు సూకలపాటి రాజోలు చిట్టమూరివారి పెండ్లిలో గాని, బంధుమిత్రుల చదివింపులు తీసికోకపోయినా కానుకలు సినంత ధనంతో పాలిచర్ల కోదండరామిరెడ్డికి తన కుమార్తె ప్రమీలాదేవిని సమర్పించిన కేతాల దశరథరామరెడ్డిగారింట వివాహంలో గాని, కళంక మెప్పటి సునాయాసర బాధ మరొక వివాహంలో కలిగినందుకు ప్రత్యేకంగా యేమని, చదువుతున్న పెండ్లికుమారులకున్న, నూతన ప్రపంచానుభవాన్ని సంపాదిస్తూ, సభ్యత పొందుతూ, నాగరికత నటిస్తూ, విశాల ప్రపంచ నూతన వెలుగును దర్శిస్తున్న రెడ్డిజన సంఘానికిన్ని, అత్తి నీరాంజనంతో నివేదిస్తున్నందుకు క్షమించుదురుగాక.

మెన్నొకవిద్యార్థి సంబంధం చేయాలనే ఆశతో ముచ్చటగా కట్టుకున్న నూతన భవనాన్ని తెగనమ్మి కట్నం పెళ్ళికొడుకు హాస్టల్లో పాసి విద్యాగుణ వినయ సంపన్నురాలగు బిడ్డను సమర్పించుకున్న కథను విన్నపుడు గుండె తరుక్కుపోయినది. భ్రిమగమ్మినది. ఆశ్చర్యం - దుఃఖంతో మిశ్రమమై నిర్విణ్ణతగల్గినది.

ఓ విజ్ఞతగల రెడ్డిసంఘమా! ఓ చదువుతున్న విద్యార్థులారా! ఈలాటికథలు విన్నపుడు మీ హృదయాలు ద్రవించడంలేదా? కంట నీరు పెట్టడంలేదా? పశ్చాత్తాపపడడంలేదా? ఎందుకుమీ తెలివి? ఈనాటికైనా పునర్విమర్శ చేసికొని సంఘాన్ని బాగుచరచి కట్నాలతో కృంగిపోయిన, చితికిపోయిన, దుర్గతిపొందిన, పరపతిపోగొట్టుకున్న, పలుకుబడిలో మర్యాదలు జారిపోతున్న కుటుంబాలను రక్షించండి. ఆ కుటుంబాలకు పూర్వగౌరవాలను దక్కించండి.

• • •

ఈమధ్య పురమందిరాన వివాహాలు జరగడము సంతోషం. కాని భోజనాదులకు యిబ్బందికరంగా వుంటున్నది. ఈ విషయం పురమందిర పాలకసంఘాధ్యక్షులు శ్రీ కేతాల లక్ష్మీనరసారెడ్డిగారితో ప్రస్తావించగా పురమందిరమునకు సంబంధించిన మంగలదొరువు స్థలములో వంటశాలలూ పరిశుభ్రత ప్రభుత్వం వద్దనుండిరాగానే వివాహాదులలో వంటలు భోజనాధికములకు వసతిగా ఒకభవనాన్ని నిర్మిస్తానని వాగ్దానంచేసినందుకు కృతజ్ఞులము.

• • •

శ్రీ మక్కెన బాలదుర్గ కృష్ణప్రసాద్‌గారి తనయ సౌభాగ్యవతి పద్మకుమారికిని, శ్రీ పెమ్మసాని గిరిప్పనాయుడుగారి పుత్రులు, వెంకట నరసింహ ప్రసాదుగారికిని కళ్యాణాతక్ష్యదమున 26 తేది రాత్రి నిజమనోహరంగా, శోభాయమానంగా వివాహం జరిగింది.

కట్నం తక్కువపోయినా వరుడు గుణవంతుడు, మంచివాడు దొరకడం అదృష్టమే.

• • •

ఈ మధ్య ఒక విద్యాంసుడు కట్నం తొందరగా చెల్లించలేదని, సరుదుబాటుచేసుకుంటూ కొంత ఆలస్యమైన కళ్యాణానికి రచ్చకెక్కించి నానాగల్లాచేశాడు. యిట్టి సంబంధాలకంటే పెండ్లికానే చదువుకున్న, గుణవంతుడైన పేదపిల్లవాణ్ణి మామ యిచ్చివుంటే ఎంతో బాగుండేది. కళ్యాణాలు యికమీదనైనా, బాధపడైనా ఎక్కువ కట్నం యిచ్చే ప్రయత్నాలు మానుకోవడం మంచిది.

పంచాంగం

దేశ, పరిస్థితి

1958 సెప్టెంబరు 2 తేది గురు, మంగళ 3 తేది సింహాంగారక ఇవి రోజులలో ఆర్థిక పరిస్థితులు చాల క్షీణతరముగా యుండగలవు. వర్షప్రతిబంధకములూడా కలవు.

పుచ్ఛకార్తె

సెప్టెంబరు 30 తేది ఆదివారం పుచ్ఛకార్తె ప్రవేశం. నిర్జల, వృష్టిభంగం.

1958 సెప్టెంబరు 12 తేదీవరకు వర్షాభావయోగము పుండవలెను.

ఆగస్టు తిథులు

29 శని. పంచమి ప. 1.42 గంటలవరకు
అశ్విని ప. 3.49 గంటలవరకు
30 ఆది. షష్ఠి ప. 11.38 గంటలవరకు
భరణి ప. 4.28 గంటలవరకు
31 సోమ సప్తమి ప. 9.49 గంటలవరకు
కృత్తిక ప. 1.29 గంటలవరకు

సెప్టెంబరు తిథులు

1 మంగళ. అష్టమి ప. 8.21 గంటలవరకు
రోహిణి ప. 12.55 గంటలవరకు
2 బుధ. నవమి ఉ. 7.25 గంటలవరకు
మృగశిర ప. 12.49 గంటలవరకు
3 గురు. దశమి ఉ. 6.59 గంటలవరకు
ఆర్ద్ర ప. 1.12 గంటలవరకు
4 శుక్ర. ఏకాదశి ఉ. 7.4 గంటలవరకు
పునర్వసు ప. 2.5 గంటలవరకు

—నిమ్మగడ్డ వెంకటేశ్వరశాస్త్రి.

ప్రభాతప్రెస్-నెల్లూరు

కలరు ప్రింటింగ్

అన్ని రకముల అచ్చుపనులు అందముగా చేయబడును.



డోంగ్రేగారి బాలామృతము

బలహీనమైన బిడ్డలకు పుష్టియున్ను బలమున్ను ఆరోగ్యమునిచ్చును

వినదగిన విషయాలు

* 1952-53 లో యిండియాలోని రైళ్లలో ప్రయాణంచేసిన ప్రయాణికులసంఖ్య ఆఫ్రికా, ఉత్తర దక్షిణ అమెరికా, ఆస్ట్రేలియా, యూరప్, రష్యాలోని జనాభాకంటె కొన్నిలక్షలు ఎక్కువ వుంటుంది.
* ఇండియాలో మొట్టమొదట టెలిగ్రాఫ్ లైను కలకత్తా - డైమండు హార్బర్లను కలుపుతూ 1851 లో వేయబడింది. దానిపొడవు 30 మైళ్లు.
* ఈ ఆర్థికసంవత్సరం మొదటి క్వార్టరులో 2,93,00,000 రూపాయల గుప్తాదాయం బయటబడింది. వారికైవారు బయటపెట్టడంద్వారా, అదాయపన్ను విచారణ కమిషన్ పట్టుకోడంద్వారా యిది బయటపడింది.
* భాక్రా - నాంగల్ ప్రాజెక్టు నిర్మాణానికి తూర్పు పంజాబ్ ప్రభుత్వానికి కేంద్రప్రభుత్వం యీ సంవత్సరం రూ 7,00,00,000 ఋణం యిచ్చిందట.

కాంగ్రెసును బలపరచండి

(3 వ పేజి తరువాయి)

ఆరునెలవత్సరాలనుండి కాంగ్రెసు ఏమిచేసిందని అడుగుతారు? ఇది చాలా స్వల్పకాలం. కాళహస్తి పుట్టి ఎంతో కాలమయింది. ఎంతో మందిరాజులు, దివాన్లు పరిపాలించారు పాపం. గల్లరాజా మాప్రతినిధిగా వుండి ముఖ్యమంత్రిగా ఆరుసంవత్సరాలు చేశారు. వారుచేయలేని పనికూడా కాంగ్రెసు చేయలేదంటే సహజము కాదు.

పుత్తూరులో కమ్యూనిస్టులు పోటీపెట్టి ఓడిపోయారు. కాళహస్తిలోకూడా ఫర్టీకొట్టలావుననే ధైర్యముతో స్వతంత్రఅభ్యర్థిని పెట్టి ప్రచారం చేస్తున్నారు. అభ్యర్థి ఎవరైన సంజీవరెడ్డికి వ్యతిరేకము చేయడమే వారిలక్ష్యం. వారు బ్లాక్‌మార్కెటీర్లైనా ఇంకా ఏతరహావారైనా వారిని బలపరచి వుండేవారు.

స్వతంత్రపార్టీ ఏమిటి? వారికి నాయకుడున్నాడా? తనయిష్టమొచ్చినట్లుగా నడుస్తాడు ప్రణాళికలేదు. నిర్మాణకార్యక్రమంలేదు ప్రభుత్వనిర్మాణములో స్వతంత్రులు లెక్కకురారు. మెజారిటీపార్టీని పిలచి ప్రభుత్వాన్ని ఏర్పాటుస్తారుకాని స్వతంత్రులనుకాదు. అందుచే ప్రభుత్వం కావాలో అక్కర్లేదో అనేది ఆలోచించుకోవాలి. గవర్నరు పరిపాలనచేస్తే ప్రజాప్రతినిధులకు అవకాశముండదు. కలెక్టరు డి. ఎస్. పీలు పరిపాలిస్తారు. సంజీవరెడ్డిగారికి మీరు ఓటుచేస్తున్నారంటే సుస్థిరప్రభుత్వాన్ని బలపరచుతున్నారన్నమాట. స్వతంత్రఅభ్యర్థిని బలపరచడం అరాజకాన్ని కొనితెచ్చుకోవడమే. వ్యక్తిగతముగ తీసుకొన్న కాంగ్రెసు అభ్యర్థి స్వతంత్రఅభ్యర్థికంటే గొప్పవాడు ఎక్కడ? పానగల్లు రాజా మాప్రతినిధిగా ముఖ్యమంత్రి అయ్యారు. అలాగే శ్రీ సంజీవరెడ్డిగారు మీ ప్రతినిధిగా ఆంధ్రప్రభుత్వ అధినేతకావచ్చు. అన్ని విషయాలు మీరు దృష్టిలో పెట్టుకోవాలి. ఈజిల్లావారు అభ్యర్థికాదా అనేసమస్యకాదు. ఎవరివల్లమీకు, ముఖ్యంగా దేశానికిఉపయోగముంటుందో ఆలోచించాలి. కమ్యూనిస్టులు కొంగలనుండి ఘటోపాధ్యాయుని తెచ్చి కోటవాడలో పెట్టారు. ఘోరపరాజయంగా ఓడిపోయి దలా పాటీచేశారు. దానికి తప్పలేదు. ఎవరునుంచి అయినా పోటీచేయవచ్చు మీరంతా సుబుద్ధంగా ఆలోచించండి.

జమీన్‌రైతు చందా

సంవత్సరచందా	రూ. 6—8—0
అర్థసంవత్సరచందా	3—4—0
విడిప్రతి	0—2—0

రెడ్డి అండ్ కో

(రిజిష్టర్డ్)

H. O. గోపాలపురం [తూర్పు గోదావరిజిల్లా]

కుష్టు — బొల్లి

సుఖరోగాది చికిత్సానిపుణులు

కేటలాగు వుచితము.

— విజ్ఞప్తి —

మహాశయులారా!

నెల్లూరు మరియు చుట్టుప్రక్కల జిల్లాల వారి సౌకర్యార్థం మా బ్రాంచి ఆఫీసు నెల్లూరు కటకర్ లా పురీ ధిలో పెట్టియున్నాము. మా కంపెనీ ఔషధములు కేటలాగులో నిర్ణయించియుండు ధరలకే మా నెల్లూరు బ్రాంచిలోగూడా తగు సలహాలతో మా ఔషధములే విక్రయించబడును. మావద్ద శిక్షణపొందిన తగు అనుభవశాలినే నెల్లూరు బ్రాంచి మేనేజరుగా నియమించియున్నాము. కావున మా ఔషధములు కావలసినవారు పైబ్రాంచిలో పుచ్చుకొనుట లాభకరము. వృథాశ్రమ, ఖర్చులుండవు.

అందాన్ని—ఆనందాన్ని రెంటినీ యివ్వగలరు



గుండాల వెంకటసుబ్బారెడ్డి అండ్ సన్సు

నగలవర్తకులు

చిన్నబజారు — నెల్లూరు.

పక్షవాతమునకు

PARALYSIS CURE (REGD)

(Trade Mark No 154754)

మామందు అమోఘంగా పనిచేస్తుంది. ఆ వ్యాధినుండి మిమ్ములవిముక్తిచేస్తుంది దిగులుపడవలదు. వాతంమందు రు 7 లు.

బొమ్మా జితేంద్రి

(బొమ్మా కేశవులు కుమారులు) నెల్లూరు.

యోగ రత్నాకరము

ఆయురారోగ్యముల కోసంవారందరు చదువదగినది ప్రథమ - ద్వితీయసంపుటములు రు 13 లు. ఖర్చులు ప్రత్యేకము.

డాక్టర్ ఏటూరు శ్రీనివాసాచార్యులు

దండువారివీధి — నెల్లూరు.

గనోక్యూర్

అన్ని సెగలకు గంటలలో గుణము

ఈశ్వర ఫార్మసీ రాజమండ్రి

పగటివేళంతా పాఠశాలలో వుండవలసియుండుటచే

పేదలు తమ పిల్లలను బడులకు పంపుటలేదు- అందువల్లనే ★

నిరక్షరాస్యత పెరుగుతున్నది!

[3-వ పేజీ తరువాయి]

ములో తక్కువకుండి పిల్లలకు పాఠము పక్రమంతముగా బోధింపవీలుండును మిగిలిన వేళల యందు తలిదండ్రులు తమపిల్లల యభ్యున్నతికి వలయు మార్గములను అవలంభించుటయందు శ్రద్ధ చేయవలసియుండును. తమపిల్లల పురోభివృద్ధికై తాము పట్టించుకొనక కేవలముపాధ్యాయులపైననే వదలి నిర్లిప్తతో నుండుట, దానివలన బాగుగా వచ్చుటలేదని నిందించుట, బాధ్యతగల తలిదండ్రులకు కూడనిపని. కావున వ్యవసాయకులుగాని, శ్రామికులుగాని, ఇతరులుగాని పాఠశాలానంతరము తమకుచితమగు వృత్తి వ్యాపారములయందు తమ పిల్లలకు శ్రద్ధాసక్తులు కల్గించి నేర్పుకొనవలసియున్నది. ఏవృత్తులులేక ఉద్యోగములమీదనే యాధారపడగోరువారల కీవిధానము బాధాకరముగా నుండవచ్చును. ఇంటివద్ద అల్లరిచేయకుండుటకే చాలమంది బడికి పంపించువారికిగూడా యీపద్ధతి యిబ్బందికలిగించవచ్చును. అట్టివారు తమపిల్లలకు బడి విడచినతరువాత యింటివద్దనే విద్య నేర్పించుకొనవలసియుండును. అందుకు చాలనివారు తామే తమపిల్లల యభ్యాసవిషయమున జాగ్రత్త తీసుకొనవలసియుండును. కొలదిపాటిమందికి కలిగే యీ అసౌకర్యము వల్ల బహుజనోపయోగ కారణమగు సంస్కరణను తిరస్కరించుట శ్రేయోదాయకము కాదు. కాని ఐదారేండ్ల ప్రాయముగల యీ ప్రాథమిక పాఠశాలా విద్యార్థుల కేవృత్తి యందు, యే నూతనవిద్యయందు అభిరుచి కల్గించవలసియుండును? అదెట్లు? ఎవరిజాగ్రత్త క్రింద అది నిర్వహించబడునని ప్రశ్న యుదయించుచున్నది. ఈసందర్భములోనే యెక్కువగా విమర్శించవలసియున్నది. ఇందు పల్లె పాఠశాలలకు, పట్టణ పాఠశాలలకు కొంత భేదముండవచ్చును. పల్లెలలో వ్యవసాయవృత్తిగలవారే హెచ్చుగానున్నట్లు భారతదేశమందు పట్టణములకంటె పల్లెలే హెచ్చుగానున్నవి. పల్లెపాఠశాలలలో వ్యవసాయ కుటుంబములలో సామాన్యతరగతి ప్రజలలో పేదలు ఐదారేండ్లవయస్సు దాటినంతనే పిల్లలను తమ పొలములోనికి తీసుకొని పోగోరుట యాచారము. ఇది హెచ్చుభాగము పేదలకే వర్తించును. పేదల యభివృద్ధికే ప్రభుత్వమేదైనను సంస్కరణలు చేయవలయునుగదా! వారి వ్యవసాయ సౌకర్యమునకు తగిన ఆర్థికసంపద, ఇతర సహకారములేక తమ పిల్లలనే పొలములోని తమకన్నము తెచ్చుటకు, తమపశువులను జాగ్రత్తచేయుటకు, ఇంకను చిన్నచిన్న అవసరములకు నుపయోగించుకొనుచుందురు. అట్టి యవసరము కలవారు తమపిల్లలను పగటివేళ యంతయు పాఠశాలలో నుంచవలసి యుండుటచే తమకేమియు పిల్లల యుపయోగముండుట లేదని యీతరగతి జనులు తమపిల్లలను బడులకు పంపించరు. అందుచేతనే మనదేశమున ఎక్కువ మంది నిరక్షరాస్యులుండుటకు కారణము. పెద్దలకు లేకున్న అక్షరజ్ఞానమైనను కల్గించవలెనని తలంచుట బాధ్యతగల ప్రభుత్వమునకు, తలిదండ్రులకు మన్ననే. ఉపాధ్యాయుల కృషిఫలితముగా యీనూతన సంస్కరణ విధానము వారికి బోధించి అట్టివారి పిల్లలనుకూడా బడిలోచేర్పించి అక్షరజ్ఞానము, విద్యాభిలాష కల్గింపవలెను. కావున ప్రాథమికోపాధ్యాయులకు ప్రభుత్వము ప్రోత్సహించి వారి కృతంగా యీవిధానమును ఫలవంతమొనర్పవలెను. మద్యపానవిషేధము మంచియుద్దేశములతో ప్రభుత్వము తలపెట్టినను క్రిందియుద్యోగుల యౌదాసీన్యము, అవినీతివలన అది మంచిఫలితము నెట్లు నీయలేకపోవుచున్నదో అట్లే వుపాధ్యాయులు యీ సంస్కరణవలన మంచినిగుర్తించి వుపయోగములోనికి తీసుకొనిరానిచో దీనివలనకూడా ప్రభుత్వమాశించిన మేలు చేకూరదు. ఈవిద్యా విధానము కొలదిమార్పులు చేర్పులతో వున్నతపాఠశాలలయందుకూడా ప్రవేశపెట్టుట ఎక్కువ శ్రేయోదాయకము. ప్రతి యున్నతపాఠశాలకు నారవతరగతినుండియే వృత్తిపాఠశాల, సాంకేతిక, సంగీతాది కళాశాలలు అనుబంధముగా నుండవలయును. విద్యార్థులు తమ యిచ్ఛవచ్చినవృత్తి, సాంకేతిక విజ్ఞానము, న్యాయశాస్త్రము, సంగీత చిత్రలేఖనాది కళలు విద్యుక్తమార్గమున నభ్యసించుచు వున్నతపాఠశాలలలో నుత్తీర్ణులగునప్పటికే విద్యార్థులు వృత్తి, శాస్త్ర, కళా, విజ్ఞానములను సంపాదించి స్వతంత్రులైన తమకు, తమ కుటుంబమునకు, దేశమునకు నుపయోగింపగలుగు వరకు తమ లక్ష్యము సాగవలెను. ఎంతో ధనము వెచ్చించి, ఎంతో కాలము వినియోగించి ఎంతయో శ్రమపడి హైస్కూలు విద్యలో నుత్తీర్ణులై బయటికివచ్చిన విద్యార్థులలో, నేటి యాంత్రిక సమాజంలో ఎంతమంది ఎంతటి విజ్ఞానవంతులై తమ తలిదండ్రులయాశ ఎంతవరకు తీర్చగలుగుచున్నారో చాలమందికి విదితమే. విదేశప్రభుత్వము మనకంత యుపయోగపడని వృథాపాఠములతో పాఠశాలా కార్యక్రమము నిర్ణయించి తరిఫీదును చేసియున్నది.

● తరువాయి 11 పేజీలో

రిప్లయికార్డు ఆత్మకథ

మేము అసలుకార్డు, రిప్లయికార్డు అనే మేము పాండవులవలె దుమేకంగల అన్నదమ్ములం. ఒకచోటికి వర్తమానం తీసుకపోయి వారినుండి అసలువారికి సమాధానం తెస్తాం. టాం.ఒకటిన్నరణా వ్యయంతో ఎంతదూరానికైనాపోయి జవాబుతెచ్చి యీ విధంగా భారతదేశానికంతా వుపకరిస్తున్నాము. ఈ మధ్య రెండుమాసాలనాడు జమీన్ రైతు ఆఫీసునుండి చింతామణితాలూకు టిక్కెట్లు డబ్బు అడిగిరమ్మని బాలిరెడ్డిపాళెం దువ్వూరు సుబ్బరామిరెడ్డిగారికడకు పంపిస్తే మాతమ్ముడు, నేనూ, యిద్దరమూ కలసిపోయాము. ఆయన వర్తమానం విన్నాడు. నా తమ్ముడి పనేమో అయిపోయింది. నేను ఆయనవద్దే వర్తమానాన్ని నన్ను పంపించినవారికి అందించవలసియున్నది. నేను యెంతతొందర చేసినా పరంగిచీమలచేత బాధపడే రెడ్డిగారు సమాధానమివ్వలేదు. మేనకూడు వెంకటసుబ్బమ్మ డబ్బుమాదిరి ఒకచోట కదియుండడం నాకు యిష్టంలేదు. తక్కువరవు రామిరెడ్డిగారి డబ్బుమాదిరి నా విద్యుక్తధర్మాన్ని నెరవేర్చాలని నా సంకల్పం. తెరచెంగాయ నీళ్లలో ఆనందపడి అక్కడ కూర్చొనుండ దానికి నాకు బుద్ధిపుట్టలేదు యింక కాదను కొని విసిగి నా తమ్ముకితోనుంచి దించు కొని వచ్చి సుబ్బరామయ్యశెట్టి వద్దకు చేరాను. నేను చేరినవిషయం సుబ్బరామిరెడ్డిగారికి తెలుసునో - తెలియదో నాకేం దుకులెండి! నేనుపోతుండగానే నన్ను సుబ్బరామయ్య ఆదరించి నన్ను త్వరగా పంపించి వేద్దామనే ఆతురతతో తను నన్ను స్వప్రయోజనానికి వాడుకొని నన్ను పోస్టులో వేశాడు. నేను యెక్కడకో పోవాలనో చెప్పలేదు. కాబట్టి నన్ను పెందలు యెవరుపంపించారో వారికే నెల్లూరు వెంకట్రామానాయుడు, జమీన్ రైతు - నెల్లూరు అని వున్నందువల్ల నెల్లూరు పోస్టుమేన్ సైకిల్ నన్ను జమీన్ రైతు ఆఫీసులో చేర్చాడు. నాముఖంచూస్తూనే నన్ను పంపిన యాయనగారు ఆనందపడి చదువుతున్నాడు. దానిలో, వ్రాసిన నన్ను సుబ్బరామయ్య అడ్రసు వున్నదేగాని, యెవరికి చేరవలసింది అందులో లేదు. నా విధి నేను నెరవేర్చాను. దువ్వూరు సుబ్బరామిరెడ్డిగారి తప్పుకుగాని, నన్ను సుబ్బరామయ్య పొరపాటుకు గాని, నేను బాధ్యుడను కాను. వాడుకున్న సుబ్బరామయ్య, ఆత్రగానికి బుద్ధిమట్టు అన్నట్టు ముక్కాలంగా లాభం కలిగిందని సంతోషపడిపోవాలనుకున్నాడేగాని రిప్లయి కార్డుమీదవున్న అడ్రసుకొట్టేసి తను వ్రాయాలనుకున్న అడ్రసు వ్రాయలేదు. ఈవిధముగా సుబ్బరామిరెడ్డిగారి అశ్రద్ధ, నన్ను సుబ్బరామయ్యగారి బుద్ధిలోపానికి గాని నేను బాధ్యుడను కాను.

కార్డులోని విషయాలు యధాతథంగా:-

6-8-53 తేది.

బాలిరెడ్డిపాళెం - నన్ను సుబ్బరామయ్య శెట్టి వ్రాయుడం:-

యిచ్చట మీపిల్లవాడు క్షేమంగా యున్నాడు. స్కూలుకు పోతూవున్నాడు. శ్రద్ధగా చదువుతూవున్నాడు. మా తమ్ముడు వెంకయ్యవద్ద వుండేవాడునిన్నీ. పిల్లవానిని శ్రద్ధగా చూచుకుంటూవున్నది. మీరు అవసరపడి రావలసినపనిలేదు.

మీతో నేను చెప్పిన దేవతలున్నా మంచి నిగామూచి బాలిరెడ్డిపాళెంలున్నలో నాకు చేయునట్లు పంపవలయును. యిచ్చట నేను వాటిని బాగుచేయించుకుంటాను. పిల్లవాడిని మాత్రం యిప్పటికి బహుశ్రద్ధగా చూచుకుంటూవున్నది.

ఇంతే సంగతులు,

—నన్ను సుబ్బరామయ్య.

* * *

నేను చింతామణి టిక్కెట్లడబ్బుకు దువ్వూరు సుబ్బరామిరెడ్డికి వ్రాసినజాబుకు నాకు వచ్చిన సమాధానం పైన చదువుకున్నారుగదా? యిలా వున్నవి మనవారి పెద్దమనిషితనాలు.

—నెల్లూరు వెంకట్రామానాయుడు.

ఉన్నతపాఠశాలలకుకూడా యీ విధానం ఎంతో తగివుంటుంది

(10 వ పేజీ తరువాయి)

ఆ విశేషవిధానము జాతీయతను నాశనం చేయు చున్నది. కావున వున్నతపాఠశాలలలోకూడా కాలము, విద్య, పాఠ్యగ్రంథములు, బోధనా పద్ధతి మార్పుచేయవలసియుండును.

(1) నిరక్షరాస్యతా నిర్మూలన కవకాశ మేర్పడుట.

(2) వృత్తి విద్యలయందభిలాష - ప్రోత్సాహం కలుగుట.

(3) ఉపాధ్యాయులపై వదలిపెట్టి తమ పిల్లల బాధ్యతను తప్పించుకొన్న తల్లిదండ్రులకు తమ సంతాన విజ్ఞానము పట్ల బాధ్యత- శ్రద్ధ కలుగుట.

(4) తలిదండ్రుల కృషితో పిల్లలకు విద్యతో పాటు యితర విజ్ఞానమును ప్రాథమిక విద్యా పరిసమాప్తి కాలమునకే బోధింపనవకాశముండుట.

(5) ఉపాధ్యాయులు ఒకే సమయమున రెండువందల పిల్లలకు బోధింపవలసిన- నిర్వహింపవలసిన భారముతగ్గి నిర్ణీత కాలములో కొలదిమందికే బోధింపవలసియుండుటచే విద్యార్థికి- అధ్యాపకునకు ఎక్కువ సౌకర్యములు కలుగుట. బోధన చురుకుగా జరుగుట.

(6) బోధనకవసరమైనంత కాలమున్మాత్రమే విద్యార్థులు బడిలోనుండి చదువుట- మిగిలిన కాలమును ఇతరవిధములుగా విద్యా- విజ్ఞాన సముపార్జనలకై వినియోగించగల స్వేచ్ఛ లభ్య మగుట.

(7) భావిపౌరులు నేటి యువకులు దంపుడు కర్మకాండము విడచి- తమకవసరమైన, వివేకమైన-విద్యా-విజ్ఞానములు సంపాదించుకొని- తాము స్వతంత్రజీవనమొనర్పగల విధాన ములవరచుకొనుటలో బాలబాలికలకు - తలిదండ్రులకు- అధ్యాపకులకు బాధ్యతప్రారంభ మునుండియు కల్గుట.

(8) ఆర్థిక విషమ వాతావరణమువలన సంపాదించిన వేతనభాగా వసూలించి పెరిగిన విద్యార్థులను వసూలించి సంపుదలచేయవలసి వచ్చిన పాఠశాలలు అధ్యాపకులు పరికరములు సారెనంగా సమీకరించ నవసరం లేకుండా ఉన్న సౌకర్యములతోనే నేటి బాలబాలికలం దరు యదార్థముగా అక్షరజ్ఞానము, బోధన- కల్గించునవకాశ మేర్పడుట.

ఇంకనూ కాలక్రమమున యనుభవములోనికి గుర్తించగల - యేర్పడగల అనేక మంచివిషయ ములతో కూడిన - మంచి యవకాశము నిచ్చ గలిగిన నేటి విద్యావిధాన ప్రణాళిక నిరాక్షేప ణీయముగా రాష్ట్రవ్యాప్తముగా అమలుజరుప బడి యితర రాష్ట్రములకుకూడా వెలుగు బాటయై ప్రకాశింపగలదని నేను నమ్ముచు న్నాను. కాని యిందలి నిగూఢవిషయములను ప్రాథమికోపాధ్యాయులు గుర్తించుట - దీనిని వాడావరణలో పెట్టగల యుత్సాహము వారికి ప్రభుత్వము కల్గించుట తలిదండ్రులు కొనకపరచి నిరక్షరాస్యతను నిర్మూలించుటయందు ప్రభు త్వం సౌకర్యములుకలిగించి ప్రచారముసాగించ వలసియున్నది ప్రభుత్వం చట్టములు చేయు టలో సంతృప్తిపొంది తమ బాధ్యత తీరినదని భావించరాదు. యేయే మంచిభావములతో ఆ శాసనమును ప్రభుత్వం చేసియున్నదో ఆ భావ ములను ప్రచారకులద్వారా ప్రచారముచేసిన గాని వాటి యుపయోగము - ప్రభుత్వము యొక్క మంచియుద్దేశము ప్రజలకు బోధపడదు. ప్రతిదానిని వెద్దగా అపార్థముచేసి కృతిలేక కర్మ

ములు ప్రచారముచేయుటకు సిద్ధముగానున్న నేటి కర్గరాజకీయ కలుషవాతావరణములో నేటి ప్రభుత్వం తమ ప్రణాళికలలోని మంచిని సాధించిన మంచి కార్యములను, సంకల్పించిన మంచి ప్రణాళికలను ప్రజలకు సుబోధకము చేయ వలసినది చాల ముఖ్యము. అట్టిది జరుగకున్న ఆ మంచిదియుండినను దుర్విమర్శలపాలై ప్రజా భిమానము దూరగానవలె తెల్పుతీసుకొనును. రాష్ట్ర సమాచారపత్రికలు ప్రజలందరూ తెప్పించుకుని చదువుటలేదు.

విదేశప్రభుత్వము - వారి బాధ్యతా రహిత పరిపాలనమున విద్యవిషయమై తగినన్ని పాఠ శాలలు లేకపోవుట - ఉన్న చోట్లనైనను ప్రస్తుత జనాభా పెరుగుట - విద్యాభిలాష పెంపుదల వలనను ఆ పాఠశాలలు ప్రతిపోటును భరింపక పోవుట లేవందున కొత్తవాటిని పెట్టవలసిన అవసరముతోపాటు పాతచోట్ల పాఠశాలా భవనములను, ఉపాధ్యాయులను, పరికరములను ప్రతిపోటును పెంపుచేయవలసిన అవసరము అనివార్యముగా నేర్పడియున్నది. ఆర్థిక విషమావస్థ నెదుర్కొనుచున్న నేటి జాతీయ ప్రభుత్వం యీ పెంపుదలను ఇంతలో జరిగించ లేని స్థితిలోనుండుట నిరక్షరాస్యతను నిర్మూ లించవలెనని జాతీయ ప్రథమప్రణాళికను అమలు పరచవలెననెడి యభిలాష కలిగియుం డియు నిర్వహింపలేకపోవుట - అనేక అభ్యు దయ సమస్యలొక్కుమ్మడిగా ప్రారంభించి పరిష్కరింపవలసి యుండుట - వాగ్దానములు నిర్వహించుటలేదని ప్రజలలో అంకోలన, అసం తృప్తి ప్రబలుట - దీనిని సాకుగా వ్యతిరేకవర్గ ములు ప్రచారమొనర్పి సమస్యలను జటిలమొనర్చుట - తరుగుతున్న టాక్సుల నెదుర్కొనుచు ప్రతిశాఖలోని యుద్యోగుల జీతభత్యములను పెంపుచేయవలసివచ్చుట - పన్నుల పెంచిన ప్రజలతోను - జీతములు పెంచుకున్న వుద్యో గులతోను ఒత్తిడిచేయబడి దుర్విమర్శలపాలయి ఏ కార్యమును ఆచరణలో పెట్టజాలని స్థితిలో నున్న నేటి ప్రభుత్వం ప్రాథమిక విద్యావిధాన ములో ప్రవేశపెట్టిన యీ నూతన సంస్కరణ ఉన్నత పాఠశాలలలోను - ఉద్యోగనిర్వహణ విధానంలోనుకూడ ప్రవేశపెట్టుట ఎంతయూ అవసరము.

ఎప్పటికప్పుడే క్రొత్తక్రొత్త పరిశీలనలతోను, దరిదాపులేని విచారణలతోను - అంతుపొంతు లేని అంచనాలతోను, కాలము వృథాచేయ బడుచు పని తక్కువ, కాలయాపన యెక్కువ, ఖర్చెక్కువ, లాభము తక్కువగా నడచుచున్న నేటి పరిపాలనా విధానములో అన్ని శాఖల లోను యీ నూతన విధానమును ప్రవేశపెట్టుట యుద్ధతంత్రరీతము - దేశాభ్యుదయ దృష్ట్యా వాంఛనీయము.

ప్రతి కాలువకును పాఠశాలలో బోధనా శక్యతకు - బోధనా కార్యక్రమము దినమునకు మూడుగంటలకుమించి జరుగుచున్నదాని అంత కాలముకూడ ఉండదు. నిన్నటిపాఠమును ఒప్ప గించుకొనుట - నేడు మరల క్రొత్తపాఠము చెప్పుట - కొంతకాలము బోధనాశక్యత మిగి లిన కాలమంతయు పిల్లలల్లరిచేయుచుండ చూచు చుండుటయేగాని ప్రతితరగతికిని గంటలకాలం ఉపాధ్యాయులు బోధించు నవకాశము లేదు గదా! కావున కొన్నితరగతిపిల్లలను కొంతకాలం -అనగా విద్యార్థి పాఠశాలలో వుపాధ్యాయు నితో అవసరమైనంత కాలము మాత్రమే బడిలో

మంచి చదువుచెప్పుట, క్రొత్తకొత్తగా విదంచి పెట్టుటయేగదా దీనియుద్దేశము. దీనికై ప్రభుత్వం గాని, యుపాధ్యాయులుగాని ఆందోళన చెందవలసిన విషయమేమియునులేదు. సంస్క రణాభిప్రాయము మర్మముకానవ్వడు దానియుప యోగ మనుభవములోనికి రావంత కాలము అగ త్యముగానుండుట ప్రతిసంస్కరణ విషయము లోను వున్నదే.

కావున దేశాభ్యుదయ కాముకులైన మంత్రి వర్యులు అనుభవశాలురతో యోచించి ప్రతి పరిపాలనాశాఖలోను అవసరమైన కాలము, అవ సరమైన సిబ్బంది, అవసరమైనవని గుర్తించి చేదు పరికరములతో పాటు కార్యనిర్వాహక సౌల భ్యము పొందగల సంస్కరణలను గావించి ప్రజాభిమానముతో పాటు దేశాభ్యుదయమును సాధింపవలసినదిగా అర్థించుచున్నాను.

ప్రాథమిక విద్యావిధానములో ప్రవేశ పెట్టిన యీనూతన సంస్కరణ త్వరలో ఎక్కువ మేలును చేకూర్చగలదని వున్నతపాఠ శాలలకుకూడా మార్గదర్శకం కాగలదని ప్రజలు గుర్తించి దీనిని జయప్రదమొనర్పవలసినదిగా కోరుచున్నాను.

రుచికి-సువాసనకు

సాక ప్లాస్

కాఫీపౌడే!

కుష్టు — బొల్లి

వగైరా మేహవచ్చలు — సెగ — సవాయి వ్యాధులకు గ్యారంటీ చికిత్స

గ్యారంటీ చికిత్స.

జి. వి. రెడ్డి & కో., [రిజిస్టర్డు]

"కావ్యచికిత్సమణి"

గోపాలపురం　:　:　తూర్పుగోదావరి.

కావలి డి॥ ము॥ కోర్టులో

O. S. No. 595/52 E. P. No 174/53

వాం. వెంకటనారాయణయ్య　—వాది.

యేనుగుల సూర్యనారాయణరావు —ప్రతివాది.

యీ దిగువ ప్రతివాదులకొలాకు స్థిరాస్థి తే 23-9-53 దిన పై కోర్టులో వేలం వేయబడును.

—: షెడ్యూలు :—


కావలిగ్రామములో నెం 6 వ వార్డులో అసెస్మెంటు నెం 1137 వ Door నెం 103 వ మిద్దెయిల్లు ఖాళీస్థలముకు హద్దులు:. [తూ] దస్తగిరిసాహెబ్ యిల్లు, [ద] రోడ్డు యతిరాజుల మిద్దెయిల్లు, [ప] రోడ్డు, [ఉ] షేక్ మొహిదీన్ భాషా యిల్లు, యిందులోని మిద్దెయిల్లు 6 అంకణములు, ముందరవంచ 2 అంకణములు, మిద్దె తూర్పు పెంకువంచ 4 అంకణములు, వంటమిద్దె 1½ అంకణం యింక్లో అడుగుస్థలం వెరసి కప్పుసామానులు తలుపులు ద్వారబంధములు, కిటికీలు, యింటికి యితర ప్రక్కల ఖాళీస్థలం 20 అంకణములు యింకను లోని చేయుదురు. సుమారు రూ 1500 లు.

వుదారి రామయ్య, వాదిఅడ్వొకేటు

జమీన్ రైతు చందా

సంవత్సరచందా	రు 6-8-0
అర్ధసంవత్సరచందా	3-4-0
విడిప్రతి	0-2-0


ఉచితము!



మా బ్లాక్ హేర్ ఆయిల్ నెం 501 వ (రిజిస్టర్డు) వాడినచో అన్నిరకముల వెంట్రుకలు చిక్కటి నలుపురంగుపొందగలవు. ఎల్లప్పుడు అవి నల్లనివి గానే వుండును. వెంట్రుకలు రాలిపోకుండా ఆపును. నిడివిగా, కాంతివంతముగా, మెరుపుగా వుండునట్లు చేయును. సీసా రు 1-12-0 లు. మూడుసీసాలు (ఫ్రీ పోస్టు) రు 4-8-0 లు. ఈ విలువకట్టినవారికి ... బహుమానముగా 15 ... గ్యారంటీ, మన్నికగల ఒక అందమైన రిస్టువాచి ... 6 రోజులలో ... వెంటనే వ్రాయుము.

SHINING PHARMACY (Z. R. N.)

JULLUNDUR CITY.



శాస్త్రీయమైన

భృంగామలకతైలం

కల్పాశ్రమము — నెల్లూరు

కాకర్ల కామాక్షయ్య

పక్షవాతనివారణడిపో!

మా "భువనేశ్వరి" గుళికలు (రిజిష్టర్డు) పక్షవాతం, సన్నిపాతం, వచ్చు, తిమ్మెర్లను త్వరలో గ్యారంటీగ కుదుర్చును. మా ఫోటో ... గల ఔషధము మాత్రమే వాడుడు.

వ్యాధివివరము తెలుపుడు - ... ప్రపంచంలో లేదు.

ఒక వారమునకు ఔషధము రూ. 7-0-0 లు. ప్యాకింగ్ పోస్టేజి వేరు.

"ఆయుర్వేదకేసరి" - "వైద్యవిశారద" "కవిరాజ" కాకర్ల వెంకటప్పయ్య.

పక్షవాతస్పెషలిష్టు (రిజిష్టర్డు) ఆయుర్వేద ... - 222, కాకర్లవారివీధి - నెల్లూరు.

తిమ్మారెడ్డి చీలడం ఉభయోరపి క్షేమంగాదు !

(మొదటిపేజి తరువాయి)

పంజేయుంటే, అది పార్టీలో తేల్చుకోవలసిన విషయం. కావాలా కాంగ్రెస్‌పార్టీలో సభ్యులకాలట్టీ, ఆయన నాయకత్వం గిట్టకుంటే అవిశ్వాసం ప్రకటించి, కొత్త నాయకుణ్ణి కూడించేస్వచ్చు, అవకాశం లోక్‌పార్టీకి వుండనేవుండి. ఈనాడు మంత్రి శ్రీ శంకరరెడ్డిగారు నిర్భయంగా, నిర్మొగమాటంగా శంకరరెడ్డిగారి నాయకత్వంలో విశ్వాసంలేదని ప్రకటించడంలేదా?

పార్టీ నాయకత్వంపై విశ్వాసంలేకుంటే, దాన్ని పార్టీలో సమర్థించుకునే శక్తిలేక, కొమింటి కాలంగా ఏ మహాత్తర ప్రజాస్వామ్య పార్టీల సమైక్యతాశయాన్ని ప్రబోధించారో, దానికై పాటుబడ్డారో, దానికే విఘాతంకల్గించి కమ్యూనిస్టుల బలపడుటకు అవకాశం కలగజేయడం ఆత్మవినాశకరంగా వుంటుంది.

ఈనాడు శంకరరెడ్డిని ఓడగొట్టగలగొచ్చు. కాని ఆ తర్వాత వచ్చే విషమపరిణామాలను ఎదుర్కొనవలసివచ్చినపుడే చిక్కు వస్తుంది. శంకరరెడ్డిగారిఓటమివల్ల అనష్టం ఆ ఒక్క వ్యక్తికోపోదు. దానివల్ల ఆంధ్రరాష్ట్రంలో కాంగ్రెసే పూర్తిగా దెబ్బతినిపోతుంది. దానితో తక్కిన ప్రజాస్వామ్యపార్టీలు పతనమయ్యే ప్రమాదంగూడా వుంటుంది.

అదీగాక, యీనాటివరకు రాష్ట్రనిర్మాణ వ్యవహారాలన్నిటిని చూస్తున్న నాయకుణ్ణి చివరి క్షణంలో పడగొట్టినందువల్ల రాష్ట్రనిర్మాణానికి గాని, మంత్రివర్గ ఏర్పాటుకుగాని ఎంత విఘాతం ఏర్పడుతుందో యోచించండి!

ఇక ప్రజాస్వామ్య పార్టీలు ఏకమై మంత్రివర్గ నిర్మాణాన్ని సాధించలేనపుడు ప్రెసిడెంటు పరిపాలన తప్పదు. ఇది ఎంతమందికి వాంఛనీయమో, ఎంతవరకు కోరదగిందోకూడా ఆలోచించవలసి వుంటుంది.

ఇన్ని క్లిష్టసమస్యలతో కూడుకున్న కాళహస్తి ఎన్నికలో లోక్‌పార్టీ విధానం చాల తొందరపాటుతో కూడి వుందనే చెప్పవలసి వుంటుంది.

కాళహస్తిలో లోక్‌పార్టీకి ప్రత్యేక అభ్యర్థి కూడాలేడు. పార్టీతరఫున నిలిచిన ఆర్. వెంకట సుబ్బారావుగారి నామినేషను కొట్టివేయబడ్డ తర్వాత ఆ ఎన్నికలో లోక్‌పార్టీ ప్రమేయం పెట్టుకోకుండావుంటే ఎంతో గౌరవంగా వుండేది.

ఇప్పుడు లోక్‌పార్టీ బలపరుస్తున్న సుబ్బరామానాయుడు ఏ పార్టీవాడైంది తెలియదు. ఇటీవల అతను కమ్యూనిస్టుమతం పుచ్చుకున్నాడని, వారిసభ్యుడు గాకపోయినా, సానుభూతిపరుడుగా వుంటున్నాడని తెలుస్తున్నది. అలాంటి సందర్భంలో అతనివల్ల లోక్‌పార్టీకి ఏమి ఒరగబోతుందో చెప్పండి?

కనుక కాళహస్తిలో శంకరరెడ్డిని ఓడగొట్టబోయి లోక్‌పార్టీ పొందిన ఫలితం ఏమిటని ఆలోచిస్తే, దాదాపు 20 సంవత్సరాలుగా అవ్యాజంగా రంగాగారి నారాధించిన ఒక నాయకుణ్ణి, మరికొందరు పార్టీ ముఖ్యులను దూరంచేసుకోవడంగానే తేలుతుంది. తమ అభ్యర్థి లేక, తమతో వుండగలడనే ఆశకూడా లేని ఒక అభ్యర్థిని బలపరచుటకు బలమైన ఒక నాయకుణ్ణి, పార్టీ అభిమానులను పోగొట్టుకోడం ఎంత సబబుగా వుంటుంది? ఏ రంగాగారో, ఆ పార్టీకిచెందిన మరొక ముఖ్యమైన వ్యక్తో పోటీవుంటే, అనివార్యంగా బలపరచవలసిన పరిస్థితులల్లో ఎంతటి కష్టాలకైనా సిద్ధపడం న్యాయంగావుంటుందేమో. కాని ఏ కారణమూ లేకుండా, నిరుపయోగంగా తమపార్టీకి, రాష్ట్రానికికూడా తీరని అపకారం జరుగగల కార్యానికి పార్టీ పూనుకోవడం ఎవ్వరూ సమర్థించలేరు. పార్టీ పురోభివృద్ధి దృష్ట్యా దాన్ని ప్రతిఘటించ వలసియుంటుంది.

తిమ్మారెడ్డిగారు పార్టీనుండి తొలగిపోయినందువల్ల, నైతికంగా పార్టీ దెబ్బతింటున్నది. నిన్న చేరిన ఒక సాధారణవ్యక్తి పార్టీని విడువడంవల్ల ఏమి నష్టము వుండదుగాని, పార్టీ మూలస్తంభాలవదగువారిలో ఒకరు పోవడంవల్ల, అనూహ్యమైన నష్టముండి తీరుతుంది. అందువల్ల రంగాగారు యిలాంటి క్లిష్టసమయంలో యిచ్చేటుండి, తమ అనుచరవర్గంలో చీలికలు రాకుండా చూసుకొని వుండవలసింది. రాష్ట్రంలో ఎన్నో ముఖ్య సమస్యల పరిష్కారం జరుగవలసిన యీ సమయంలో బాధ్యత ఎవ్వరిమీదనో వదలి రంగాగారు ఢిల్లీలో కూర్చోడం వుచితంగాలేదు. కాన్నుటో దూరంగావున్నందువల్ల రాజధాని విషయంలో ఎంతటి నష్టం జరిగిందో తెలుసుకున్న తర్వాతకూడా యీ పద్ధతిని మేము సమర్థించ లేము. తిమ్మారెడ్డిగారి విషయంలోకూడా, రంగాగారు వెంటనే వచ్చి, సర్దుబాటుచేసుకోవడం పార్టీ పురోభివృద్ధిదృష్ట్యా యెంతో అవసరంగా వుంటుంది.

తిమ్మారెడ్డిగారుకూడా తొందరపడి వుండకూడదు. పార్టీతీర్మానమేమీ లేకుండా, లచ్చన్న, తాను, రాజగోపాలనాయుడు - ముగ్గురూ కటుస్థంగా వుండుటకు నిర్ణయించుకున్నపుడు దానికి కట్టుబడివుంటే ఎంతో బాగుండేది. ఈనాడు చీలిపోయినదానివల్ల పార్టీ దెబ్బతినడమేటుంచి, వ్యక్తిగతంగా తనకూ కూడా ఏమాత్రం లాభకరం కాదని మా అభిప్రాయం. రైతులకు సంబంధించి ఒక బలమైన పార్టీ నాయకత్వంలో వుండబట్టే, తానంటే యితరులకు ప్రత్యేక గౌరవమూ, విలువ వుండినది గాని, దానినుండి తొలగినప్పుడు పరిస్థితి ఏవిధంగా వుంటుందో కూడా తిమ్మారెడ్డిగారు ఆలోచించవలసివుంటుంది. లోక్ పార్టీలో వుండి, దాన్ని బలవత్తరసంస్థగా నిర్మించి, రైతాంగానికి మరింత సేవచేయవలసిన ధర్మం తిమ్మారెడ్డిగారిమీదకూడా వున్నది. సర్‌చార్జిబిల్లు, ఇనాంబిల్లుల విషయంలో లోక్ పార్టీకృషి రైతాంగం మరువలేదు. అందువల్ల తిమ్మారెడ్డిగారు లోక్‌పార్టీలోవుండి రైతాంగ సేవ చేయాలని కోరుతున్నాము.

కాళహస్తి ఎన్నికకు సంబంధించి, పార్టీ అభ్యర్థి లేదుకాబట్టి, సభ్యులకు స్వేచ్ఛయిచ్చి వుంటే వుచితంగా వుండేది. ఆఎన్నికలో ఎవరి అభిప్రాయాలు వారికుండినవి. పార్టీ అభ్యర్థి వున్నపుడు క్రమశిక్షణ నిర్బంధం వుండడ వుచితంగా వుంటుందిగాని, అది లేనప్పుడు అది పాటించకుండా వుండడమే వుత్తమం.

ఎవ్వరినో పడగొట్టుటకు, తమపార్టీని బలియ్యడంకంటే అవివేకమైన కార్యం వేరొకటుండబోదు.

—మా రాజకీయ పరిశీలకుడు

విశాలాంధ్రలో 28 తేది విడుదల

నేడేచూడండి నెల్లూరు శ్రీ వినాయకలో



డిస్ట్రిబ్యూటర్సు:— నవయుగ ఫిలిమ్సు లిమిటెడ్

విజయవాడ — గుంతకల్లు

Edited, Printed and Published by N. Sree Ramamurthy, at the Zamin Ryot Power Press, 170, Thipparajuvari St, Nellore.